

మహబూబ్‌నగర్ వార్త

నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట


## ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డిని అనర్హుడిగా ప్రకటించాలి..



**నారాయణపేట ప్రతినిధి, అక్టోబర్ 12, ప్రభాతవార్త :** ఎన్నికల కోడ్ ఉల్లంఘించి పార్టీ జెండావిష్కరణలు చేస్తుంటే ఎలక్షన్ కమిషన్ ఎక్కడుంది ? నారాయణ పేట ఆర్డీ వోకి పిర్యాదు చేసిన బీ ఎస్పీ, బీజేపీ, కాంగ్రెస్ నాయకులు రాబో యే ఎన్నికల్లో పోటీ చేయకుండా ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డిని అనర్హుడిగా ప్రకటించాలని బీఎస్పీ, బీజేపీ, కాంగ్రెస్ పార్టీ నాయకులు నారాయణపేట ఆర్డీఓ కార్యాయం లో పిర్యాదు చేశారు. అనంతరం బీఎస్పీ నియోజకవర్గ ఇంఛార్జ్ బొదిగెలి శ్రీనివాస్ మాట్లా డుతూ ఎలక్షన్ కమీషన్ బీఆర్ఎస్ కోసమే పని చేస్తున్నట్లు ఉన్నదని ఆరోపిం చారు. గత రెండు రోజులుగా నిబంధనలకు విరుద్దంగా ఎమ్మెల్యే కార్యక్రమాలు చేస్తుంటే అధికారుల మౌనం వెనక ఆంతర్యమేమిటనీ ప్రశ్నించారు. తక్షణమే ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి పై చర్యలు తీసుకొని వచ్చే ఎన్నికల్లో పోటీ చేయకుం డా అనర్హుడిగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మరికల్ టౌన్ ప్రెసిడెంట్ హరీష్, ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ చెన్నయ్య, సోషల్ మీడియా ఇంచార్జ్ జంగిగి ఆంజనేయులు, బీజేపీ మరికల్ ఉపాధ్యక్షుడు రమేష్, బీజేవైయం ప్రెసిడెంట్ నరేష్ గౌడ్, ప్రధాన కార్యదర్శి జానకి రాములు తదితరులు పాల్గొన్నారు.

## మహబూబ్‌నగర్ ఎస్పీగా అందె రాములు..

**- ఎన్నికల నేపథ్యంలో ఈసీ నిర్ణయం**

**మహబూబ్‌నగర్ బ్యూరో, అక్టోబర్ 12 ప్రభాతవార్త:** వచ్చే నెలలో అసెంబ్లీ ఎన్నికలు జరుగనున్న నేపథ్యంలో సీనియర్ అధికారులను కేంద్ర ఎన్నికల కమిషన్ బదిలీ చేసింది. బదిలీ అయిన వారిలో 9 మంది జిల్లా కలెక్టర్లు, 25 మంది పోలీస్ కమిషనర్లు, ఎస్పీలు, అదనపు ఎస్పీలు ఉన్నారు. వీరి స్థానంలో కొత్త వారిని నియమించాలని, రి స్థానాల్లో ఇతర అధికారుల నియామకం కోసం ఒక్కో పోస్టుకు ముగ్గురు చొప్పున అధికారుల పేర్లతో అవసరమైన జాబితాను గురువారం సాయంత్రంలోగా అందించాలని ప్రభుత్వాన్ని ఆదేశించింది. ఈ నేపథ్యంలో బదిలీ అయిన వారి స్థానంలో ఇన్‌చార్జిలను నియమిస్తూ డీజీపీ అంజనీకుమార్ ఉత్తర్వులు జారీ చేశారు. మహబూబ్‌నగర్ ఎస్పీగా అందె రాములు, నాగర్‌కర్నూల్ ఎస్పీగా సీహెచ్.రామేశ్వర్, గద్వాల ఎస్పీగా ఎన్.రవి, నారాయణపేట ఎస్పీగా కే.సత్యనారాయణ నియమితులయ్యారు.

## ప్రతి మండలంలో ఆత్మీయ సమావేశాలు నిర్వహిస్తా...




**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, అక్టోబర్ 12 ప్రభాతవార్త:** అసెంబ్లీ ఎన్నికల దృష్ట్యా నాగర్‌కర్నూల్ నియో జకవర్గంలో ప్రతి మం డలంలో ఆత్మీయ సమావేశాలు నిర్వహిస్తా నని మాజీమంత్రి నాగం జనార్ధన్‌రెడ్డి పేర్కొన్నారు. గురువారం నిర్వహించిన కాంగ్రెస్ కా ర్యకర్తల ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొని మాట్లాడుతూ నాగర్‌కర్నూల్‌లో ప్రతి కార్యకర్తకు అండగా ఉంటానని స్పష్టం చేశారు. నేను ఏ రోజు పదువులకు లొంగలేదని, ఎల్లప్పుడు ప్ర జల పక్షాన నిలబడుతానని ఆయన పేర్కొన్నారు. తొలినాటి నుంచి అవినీతి, అక్రమాలపై పోరాడుతానని, అలా నిజాయితీగా ఉంటూ పోరాడటమే తన తప్ప అని అడిగా రు. తనకు రాజ్యసభ పదవిని ఆఫర్ చేశారన్న వార్తలను నమ్మొద్దని కార్యకర్త లను కోరారు. కార్యక్రమంలో డీసీసీ ప్రధాన కార్యదర్శి అర్థం రవి, టీపీసీసీ సభ్యులు, పార్టీ మండల అధ్యక్షులు, బ్లాక్ అధ్యక్షులు, మహిళా నేతలు, యూత్ కాంగ్రెస్ నేతలు, ముఖ్య కార్యకర్తలు తదితరలు ఉన్నారు.

## మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన ఎంపీ రాములు



**వంగూరు, అక్టోబర్12 ప్రభాతవార్త:** వంగూరు మండలం కొండారెడ్డిపల్లి గ్రామానికి చెందిన నాగనూల్ రామచంద్రయ్య తండ్రి లక్ష్మయ్య మృతి చెందిన విషయం తెలుసుకున్న నాగర్‌కర్నూల్ పార్లమెంట్ సభ్యులు పోతుగంటి రాములు ఆయన స్వగృహానికి చేరుకొని మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగామాట్లాడుతూ మృతుడి కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో నాయకులు తదితరులు ఉన్నారు.

## జడ్చర్ల నుంచి బరిలో బిత్తిరి సత్తి..

**- సోషల్ మీడియాలో న్యూస్ హల్‌చల్**



**మహబూబ్‌నగర్‌బ్యూరో, అక్టోబర్ 12, ప్రభాతవార్త:** జడ్చర్ల అసెంబ్లీ నియోజకవర్గం నుంచి బిత్తిరి సత్తి అలియాస్ కావలి రవికుమార్ పోటీ చేస్తున్నట్లు సోషల్ మీడయాలో వార్త చక్కర్లు కొడుతున్నది. అయితే బిత్తిరి సత్తి ముదిరాజ్ కమ్యూనిటీకి చెందిన వ్యక్తి కావడం, బీసీ ఓట్లు కూడా జడ్చర్ల నియోజకవర్గంలో అధికంగా ఉండడంమే ఇందుకు కారణంగా తెలుస్తున్నది. ఇటీవల హైదరాబాద్‌లో జరిగిన ముదిరాజ్ మహాసభలోనూ బిత్తరి సత్తి పాల్గొని ప్రసంగించారు. ముదిరాజ్‌లు ఏకం కావాలని పాలకులుగా మారాలని పిలుపునిచ్చారు. అధికారం పార్టీకి కాస్త చురకలు కూడా అంటించారు. ఇదిలా ఉండగా జడ్చర్లకు చెందిన ముదిరాజ్ సంఘం నాయకులు పలువురు బిత్తిరి సత్తిని కోరినట్లు సమాచారం. బిత్తిరి సత్తి మాత్రం బీజేపీలో చేరేందుకు అనుకూలంగా ఉన్నట్లు, పార్టీ టికెట్ ఇస్తే జడ్చర్ల నుంచి ఎపోటీ చేసేందుకు సైతం సిద్ధంగా ఉన్నట్లు ఆయన సన్నిహితులు చెబుతున్నారు.

## పార్టీ మార్పుపై ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు..

**తేదేపా నేత రావుల చంద్రశేఖర్ రెడ్డి**

**రెండు, మూడు రోజులలో స్పష్టత వచ్చే అవకాశం...?**



**వనపర్తి ప్రతినిధి, అక్టోబర్ 12, ప్రభాతవార్త :** టీడీపీ పార్టీ పార్టు పై వస్తున్నా పుకార్ల పై తెలంగాణ తేదేపా నేత పొలిట్ బ్యూరో సభ్యులు రావుల చంద్రశేఖర్ రెడ్డి స్పందించారు. తేదేపా పార్టీ చాలా అవకాశాలు కల్పించిందని స్పష్టం చేశారు. పార్టీ నీ వీడే అంశం నేను ఎప్పుడు ఆలోచించలేదని రావుల స్పష్టం చేశారు. పార్టీ అశిష్టానం పార్టీ లో నాకు కీలక అవకాశం ఇచ్చిందన్నారు. పార్టీ మార్పు పై ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని రావుల చంద్రశేఖర్ రెడ్డి స్పష్టం చేశారు. పార్టీ కార్యకర్తల అభిప్రాయం ప్రకారం. పార్టీ నిర్ణయం ప్రకారం ముందుకు వెళ్తానని అన్నారు. రెండు, మూడు రోజులలో రావుల స్పష్టత ఇవ్వనున్నట్లు సామజిక వర్గాల ద్వారా సమాచారం....?

# వైద్య రంగంలో నెంబర్ వన్‌గా నిలపాలి...

**- మహబూబ్‌నగర్‌ను మెడికల్ హబ్‌గా తీర్చిదిద్దుతాం...**

**- ప్రపంచ ఆర్థరైటిస్ డే సందర్భంగా మంత్రి డా.వి.శ్రీనివాస్‌గౌడ్**




సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి డా.వి.శ్రీనివాస్‌గౌడ్



సమావేశానికి హాజరైన వైద్యులు


**మహబూబ్‌నగర్ బ్యూరో, అక్టోబర్ 12 ప్రభాతవార్త:** గతంలో 50,60 ఏళ్లలో కనిపించే అర్థరైటిస్‌ను ఇప్పుడు 35,40 ఏళ్లలోనే చూస్తున్నామని, ఆరోగ్యకరమైన జీవన విధానంతో ఈ సమస్యకు పరిష్కారం లభించే అవకాశం ఉందని రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక, క్రీడలు, సాంస్కృతిక, పురావస్తు శాఖ మాత్యులు డా.వి.శ్రీనివాస్‌గౌడ్ తెలిపారు. ఈ సమస్యను ముందుగా గుర్తించి నియంత్రణ చర్యలు తీసుకోకపోతే మున్ముందు ఇబ్బందులు ఎదుర్కొవాల్సి రావచ్చని ఆయన అన్నారు. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని ఎస్వీఎస్ మెడికల్ కళాశాలలో వరల్డ్ ఆర్థరైటిస్ డే సందర్భంగా ఆపరేటివ్ ఆర్థోప్లాస్టీ కోర్స్, లైవ్ సర్జరీస్ అండ్ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక, క్రీడలు, సాంస్కృతిక, పురావస్తు శాఖ మాత్యులు డా.వి.శ్రీనివాస్‌గౌడ్ హాజరై మాట్లాడారు. మోకాళ్ల నొప్పులుల రాకుండా తీసుకొవాల్సిన జాగ్రత్తలపై వైద్యులు ముందుగానే ప్రజలకు అవగాహన కల్పించాలని మంత్రి కోరారు. ఎలాంటి ఆహారం, మందులు తీసుకోవాలో వివరించాలన్నారు. ఆర్థరైటిస్‌పై ప్రజలకు ఎప్పటికప్పుడు వివిధ అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. వైద్య రంగంలో మహబూబ్‌నగర్ నెంబర్ వన్ అయ్యేలా చూసే బాధ్యత వైద్యులపై ఉందని తెలిపారు. అత్యాధునిక వైద్యానికి మనం కేరాఫ్ అడ్రస్‌గా మారాలని పిలుపునిచ్చారు. ఎస్వీఎస్‌లో వివిధ వైద్య అంశాలపై పరిశోధనలు జరగాలన్నారు. హైదరాబాద్ స్థాయిలో ఇక్కడే సూపర్ స్పెషాలిటీ వైద్యం లభించాలని, ఇక్కడికే దేశ విదేశాల నుంచి వైద్యులు వచ్చేలా చూడాలన్నారు. మహబూబ్‌నగర్‌ను క్లీన్ అండ్ గ్రీన్ సీటిగా మార్చామని, వివిధ పరిశ్రమలు, సంస్థలు ఇక్కడికి తరలివచ్చేందుకు ఆసక్తి చూపిస్తున్నాయన్నారు. దివిటిపల్లి ఐటీకం ఎనర్జీ పార్కులో ప్రఖ్యాత అమర రాజా లిథియం గిగా పరిశ్రమ ద్వారా 10వేల మందికి ఉద్యోగ అవకాశాలు రానున్నాయన్నారు. త్వరలో ఫుడ్ పార్క్ ద్వారా కూడా వేలాది మందికి ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉద్యోగ ఉపాధి అవకాశాలు లభిస్తాయన్నారు. 26వేల ఎకరాల్లో ఏర్పాటు చేసిన జంగిల్ సఫారీ మన పట్టణానికి మణిహారంగా మారుతోందని మంత్రి తెలిపారు. కార్యక్రమంలో ఎస్వీఎస్ ఎడ్యూకేషనల్ సొసైటీ ఎండీ. కేజేరెడ్డి, వైస్ చైర్మన్ డా.వెంకట్‌రెడ్డి, కార్యదర్శి కృష్ణారెడ్డి, డైరెక్టర్ రాంరెడ్డి, ఆర్థో హెచ్‌ఓడి.డా ఆంజనేయులు, ప్రిన్సిపాల్ డాక్టర్ జోషి, ప్రొఫెసర్ డాక్టర్ జగదీశ్వర్ తదితరులు ఉన్నారు.

## అంతా గప్‌చుప్..!!

**- ఎన్నికల షెడ్యూల్డ్ వెలువడగానే ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలకు బ్రేక్..**

**- దేవరకద్రకు ఇంకా అభ్యర్థుల్ని ప్రకటించని బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు..**

**- గందరగోళంగా మారిన కార్యకర్తల చేరికలు..**



**భూత్పూర్, అక్టోబర్ 12, ప్రభాతవార్త :** మూడ్రోజుల క్రితం భారత ఎన్నికల కమిషన్ తెలంగాణతో పాటు మరో నాలుగు రాష్ట్రాలకు అసెంబ్లీ ప్రకటించడంతో ఉమ్మడి పాలమూరు జిల్లాల్లో నాయకుల్లో ఉత్కంఠ నెలకొంది. ఎక్కడివారు అక్కడే గప్‌చుప్ అన్నట్లు వ్యవహరిస్తున్నారు. ఎన్నికల తేదీలు వెలువడిన నేపథ్యంలో అధికార పార్టీ శంకుస్థాపనలు, ప్రారంభోత్స వాలకు తాత్కాలికంగా బ్రేక్ పడినట్లయింది. ఎన్నికల షెడ్యూల్డ్ కంటే ముందు ప్రారంభించిన అంశాలను అధికార పార్టీ నాయకులు పరిశీలిస్తున్నారు. తెలంగాణ రాష్ట్ర సాంప్రదాయ పండుగ బతుకమ్మ పండుగకు ఆడపడుచులు, మహిళలకు పంచాలా..వద్దా..అన్న మీమాంసలో అధికార పార్టీ నేతలు తలలు పట్టుకుంటున్నారు. ఈ నెల 15నుంచి శరన్న వరాత్రులతో పాటు తొమ్మిది రోజుల బతుకమ్మ సంబురాలు నిర్వహించనున్నారు. అయితే నాయకుల్లో మాత్రం ఏ కార్యక్రమం ముందుకు తీసుకెళ్లినా ఎన్నికల షెడ్యూల్ట్ ఉండడంతో సహసించి చీరల పంపిణీ, పాతవాటికి ప్రారంభోత్స వాలు నిర్వహించడడంలో కొంత వెనకంజ వేస్తున్నారనే చెప్పాలి. గడిచిన మూడ్రోజుల నుంచి అధికార పార్టీ బీఆర్ఎస్ గడపగడపకు బీఆర్ఎస్ పేరిట ఇంటింటి ప్రచారం, పదేళ్ల కాలంలో బీఆర్ఎస్ చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలను ఇంటింటి ప్రచారంలో ఓటరు దేవుళ్లయిన ప్రజలు, అభిమానులకు విన్నవించడంతో కొంతవరకు కృతకృత్యులవుతున్నారనే చెప్పాలి. ఇక అభ్యర్థుల్ని ఖరారు చేయని కాంగ్రెస్, బీజేపీలు ప్రజల్లో మమేకం కావడానికి విశ్వప్రయత్నాలు చేస్తున్నారు. తమ నేత భారత్ జోడో పేరిట రెండు నెలల క్రితం కన్యాకుమారి నుంచి కాశ్మీరం వరకు పాదయాత్ర నిర్వహించారు. దీన్ని స్ఫూర్తిగా తీసుకుని జిల్లా, మండల కాంగ్రెస్ నాయకులు హాత్ సే హాత్ జోడో అంటూ ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్నారు. ఇదే క్రమంలో దేవరకద్ర నియోజకవర్గానికి చెందిన జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు జి మధుసూధన్‌రెడ్డి మండల పార్టీ అధ్యక్షుడు కేసిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి ఇతర నాయకులతో పలు కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటూ రాబోయే ఎన్నికలకు ఓటర్లను సిద్ధం చేస్తు తమకనుకూలంగా మలచుకుంటున్నారనే అభిప్రాయం సర్వత్రా వ్యక్తమతోంది. ఇక బీజేపీ నాయకులు అప్నా దేశ్ అప్నా మట్టి అంటూ గ్రామాల్లో విస్తృతంగా పర్యటిస్తూ దేవాలయాల వద్ద మట్టిని సేకరించి ఆయా గ్రామల ప్రజల్ని కలుస్తూ పరోక్షంగా పార్టీ ప్రచారం చేస్తున్నారనే భావన వ్యక్తమౌతోంది. ఈ నెల ఒకటవ తేదిన ప్రధాని నరేంద్రమోడీ తెలంగాణ పర్యటనలో భాగంగా పాలమూరు జిల్లా భూత్పూర్‌లో నిర్వహించిన విజయ్ సంకల్ప్ యాత్ర పేరిట ఏర్పాటైన భారీ బహిరంగసభకు అనూయంగా జనం తరలిరావడంతో బీజేపీ నాయకులు, కేడర్‌లో కొంత జోష్ వచ్చినట్లయిందని పలువురు రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు.

**చేరికల్లో గందరగోళం..**

అధికార పార్టీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి సమక్షంలో ఇతర పార్టీలకు చెందిన పలువురు కాంగ్రెస్, బీజేపీ నాయకులు, కార్య కర్తలు కాంగ్రెస్ జిల్లా, మండల నేతలు వచ్చినప్పుడు కాంగ్రెస్ చేరుతున్నట్లు ఆయా నాయకులు చేస్తున్న ప్రకటనలో పొంతన లేకుండా పోయింది. మద్దిగట్ల, ఎల్కిచర్ల, అమిస్తాపూర్, గోవన్నపల్లి, పోతులమడుగు గ్రామాలకు చెందిన పలువురు కార్యకర్తలు ఇతర పార్టీలకు వెళ్లి తిరిగి బీఆర్ఎస్‌లోకి వెళ్తుండడం ఆశ్చర్యంగాను, గందరగోళంగాను ఉంటోందని పలువురు రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు. ఏదేమైనా ఎన్నికల షెడ్యూల్డ్ వెలువడిన నాటి నుంచి నాయకుల్లో కొంత స్తబ్దత నెలకొందని చెప్పకతప్పదు.

## ఎన్నికల విధులను పకడ్బందిగా నిర్వహించాలి..

**- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్**




సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్


**నాగర్‌కర్నూల్‌ప్రతినిధి, అక్టోబర్12 ప్రభాతవార్త:** వచ్చేనెల నవంబర్ 30న అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా ఎన్నికల విధులను నిర్వహించే ఎన్నికల అధికారులు తమ విధులను పకడ్బందిగా, నిష్పక్షపాతంగా నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్ అన్నారు. గురువారం జిల్లా సమీకృత కార్యాలయ ఎల్ఐసీ వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరంలో అసెంబ్లీ నియోజకవర్గాల మాస్టర్ ట్రైనర్స్‌కు కొనసాగుతున్న శిక్షణ తరగతులకు కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన ఎన్నికల అధికారులకు ఈవీఎం, వీవీ ప్యాట్‌ల గురించి ఇస్తున్న శిక్షణ గురించి పలు ప్రశ్నలను వేసి, వారి ద్వారా వచ్చిన సమాధానాలను విని సంతృప్తి వ్యక్తం చేశారు. వీవీ ప్యాట్ల పట్ల ఏమైన సందేహాలు ఉన్నట్లు అయితే శిక్షణ తరగతుల్లో నివృత్తి చేసుకోవాలన్నారు. ఈవీఎంలు, వీవీ ప్యాట్లపై పూర్తి స్థాయిలో అవగాహన కలిగి ఉండాలన్నారు. ఎన్నికల ప్రారంభానికి ముందు మాక్ పోలింగ్ నిర్వహించేందుకు ముందు ఈవీఎం, వీవీ ప్యాట్లను పూర్తి సెటప్‌ను చేసుకున్న తర్వాతనే ప్రారంభించాలన్నారు. డిక్లరేషన్ పనులు పూర్తి చేసుకొని 17(సి) ఫారాన్ని సరిగ్గా చూసుకోవాలన్నారు. ఎన్నికల నిర్వహణ కోసం ఎన్నికల అధికారులను పూర్తి స్థాయిలో సర్వ సన్నదం చేయాలన్నారు. ఈ యేడాది ఎన్నికల అధికారులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని సౌకర్యాలను కల్పించడం జరుగుతుందన్నారు. శిక్షణలో భాగంగా ఎన్నికల మాస్టర్ ట్రైనర్లు ఎన్నికల అధికారులకు ఈవీఎం, వీవీ ప్యాట్ల గురించి ఏ విధంగా వాడాలి, ఏ విధంగా సీల్ వేయాలనే దాని గురించి పూర్తి అవగాహన కల్పించారు. ఈవీఎంల యంత్రాల నిర్వహణ పట్ల పూర్తి స్థాయిలో అవగాహన కలిగి ఉండి పీఓలను సైతం ఎన్నికలకు సిద్ధం చేయాలని ఆదేశించారు. ఈ శిక్షణ తరగతుల్లో అదనపు కలెక్టర్ కుమార్ దీపక్, శిక్షణ నోడల్ అధికారి నర్సింగరావు, జిల్లా స్థాయి మాస్టర్ ట్రైనర్స్ చంద్రశేఖర్‌రావు, రాజశేఖర్‌రావు, బాల్‌రాజు, నాగర్‌కర్నూల్, అచ్చంపేట, కొల్లాపూర్ అసెంబ్లీ నియోజకవర్గాల స్థాయి మాస్టర్ ట్రైనర్స్ తదితరులు ఉన్నారు.

## మహబూబ్‌నగర్ అంటే అభివృద్ధి అనేలా చేశాం..

**పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టుతో ఉమ్మడి జిల్లా సస్యశ్యామలం అవుతుంది**

**పార్టీలో బీజేపీ నాయకుల చేరికల సందర్భంగా మంత్రి డా.వి.శ్రీనివాస్ గౌడ్**

**మహబూబ్‌నగర్ బ్యూరో, అక్టోబర్ 12, ప్రభాతవార్త :** మహబూబ్‌నగర్ అంటే అభివృద్ధి అనేలా చేశామని....భవిష్యత్తులో ఎవరూ ఊహించని స్థాయిలో మరింతగా అభివృద్ధి చేస్తామని రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక, క్రీడలు, యువజన సర్వీసులు, సాంస్కృతిక, పురావస్తు శాఖ మంత్రి డాక్టర్ వి.శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఈప్రాంతంలో శరవేగంగా జరుగుతున్న అభివృద్ధిని చూస్తే ఎంతోసంతోషం కలుగుతోందన్నారు. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని 22 వార్డుకు చెందిన బిజెపి టౌన్ అధ్యక్షుడు అద్దని శ్రీనివాసులు, వార్డు అధ్యక్షుడు కట్టంగారి కృష్ణ సహా లింగంవారి ఆంజనేయులు, చెన్నంగారి అజయ్, లింగంవారి చంద్రకాంత్, కే శ్రీకాంత్ చారి, మేకల శ్రీకాంత్, అద్దని నవీన్, మహబూబ్ అలీ అలీ, అద్దనీ ప్రవీణ్, కమ్మరి కిషోర్ సహా సుమారు 50 మంది పార్టీ నాయకులు మాల్యాద్రి ఆధ్వర్యంలో మంత్రి సమక్షంలో అధికార బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మంత్రి ప్రసంగించారు..సమైక్య రాష్ట్రంలో తాగునీరు, కరెంటు సరఫరా చేయలేని పరిస్థితుల్లో సర్పంచులు, ఎంపీపీలు, జెడ్పిటిసిలు గ్రామాలకు వెళ్లాలంటే భయపడే పరిస్థితి ఉండేదన్నారు. పట్టణంలో తాగునీటి కోసం ప్రజలు పడే అవస్తులు ఘెరంగా ఉండేదన్నారు. పట్టణంలో తాగునీటి కోసం ప్రజల పడే అవస్తులు ఘెరంగా ఉండేవన్నారు. ఇప్పుడు తాగునీరు. విత్యుత్తు, సాగునీరు, ఇతర మౌలిక వసతులన్నీ నెరవేరి అందరూ సంతోషంగా ఉన్నారని తెలిపారు. సమైక్య రాష్ట్రంలో జిల్లా కేంద్రం నుంచి నిత్యం వందలాది అంబులెన్సులు హైదరాబాద్ వెళ్లేవని అక్కడి నుంచి మృతదేహాలు తిరిగివచ్చేవని గత పరిస్థితులను గుర్తు చేసుకుని ఆవేదన వ్యక్త చేశారు. ఇప్పుడు వైద్యం పరంగా ఎంతో ప్రగతి సాధించామన్నారు. పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం ద్వారా త్వరలో ఉమ్మడి జిల్లాను సస్యశ్యామలం చేస్తామన్నారు. సమైక్యరాష్ట్రంలో 14 లక్షలు మంది ఉపాధి నిమిత్తం వలస వెళ్లే వారిని ఇప్పుడు ఆ సంఖ్య ఒక జిల్లాలో ఉన్న జనాభాతో సమానమన్నారు. తెలంగాణ ఏర్పాడిన తర్వాత వలసలకు ఫుల్ స్టాప్ పడిందన్నారు. ఇప్పుడుప్పుడే ఈ ప్రాంతం బాగుపడుతుంటే కొందరు దుర్మార్గులు కుట్రలు చేస్తున్నారని ప్రజలు వారి పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు.




కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న మంత్రి శ్రీనివాస్ గౌడ్

## కాంగ్రెస్‌తోనే ప్రజా సంక్షేమం..

**మాజీ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి**



గ్యారంటీల పై ప్రజలకు వివరిస్తున్న ఎన్నం శ్రీనివాస్ రెడ్డి

**మహబూబ్‌నగర్ బ్యూరో, అక్టోబర్ 12, ప్రభాతవార్త :** ప్రజా సంక్షేమం కాంగ్రెస్ పార్టీ ద్వారానే సాధ్యమని మాజీ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. పట్టణ ఓబీసీ సెల్ అధ్యక్షులు బండి మల్లేష్ యాదవ్, జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కుర్వ సురేష్ యాదవ్ ఆధ్వర్యంలో గురువారం జిల్లా కేంద్రం 14వ వార్డు వీరన్న పేట్ వీర భద్ర కాలనీలో కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీ సంక్షేమ పథకాలను ప్రతి ఇంటింటికి తిరిగి ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా యెన్నం మాట్లాడుతూ తెలంగాణలో అరాచక పాలన కొనసాగిందన్నారు. ఈ ఆశయాల కోసం ప్రత్యేక తెలంగాణలో ఆరాచక పాలన కొనసాగిందన్నారు. ఈ ఆశయాల కోసం ప్రత్యేక తెలంగాణ సాధించుకున్నామో, అవి నెరవేరలేదన్నారు. ఈ బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని ప్రజలు ద్వారా బుద్ధి చెప్పాలని కోరారు. తెలంగాణలో ప్రజలలో మార్పు కోరుకుంటున్నారని, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని అన్నారు. సోనియా గాంధీ ప్రకటించిన ఆరు గ్యారెంటీ పథకాలను అధికారంలోకి వచ్చిన వెంటనే అమలు చేస్తామని తెలిపారు. ఇప్పటికే కర్ణాటక, హిమాచల్ ప్రదేశ్‌లో అమలు చేస్తున్నట్లు తెలిపారు. ఆరు గ్యారంటీ పథకాలకు ప్రజల నుంచి విశేషం స్పందన లభిస్తున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం రావాలని ప్రజలు కోరుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి వినోద్ కుమార్. జిల్లా మీడియా సీజే బెనహర్. పట్టణం అధ్యక్షులు లక్ష్మణ్ యాదవ్. జిల్లా ప్రధాన కార్యదర్శి సిరాజ్ కాద్రి. మహబూబ్‌నగర్ అసెంబ్లీ మువజన కాంగ్రెస్ అధ్యక్షులు జే.చంద్రశేఖర్, పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ అజ్మత్ అలీ. నాయకులు రాములు యాదవ్. అవెజ్. నాగరాజు, కిషన్ నాయక్ గంగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ సబ్‌స్టేషన్ ఎదుట రైతుల ధర్నా...

**మద్దతు తెలిపిన బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి డికె.స్నిగ్ధరెడ్డి**



సమావేశంలో మాట్లాడుతున్న డికె.స్నిగ్ధరెడ్డి

**ధరూర్, అక్టోబర్ 12 ప్రభాతవార్త:** మండల పరిధిలోని నెట్టెంపాడు, మాల్‌దొడ్డి, గార్లపాడు, ధ్యాగదొడ్డి గ్రామాల రైతులు ధ్యాగదొడ్డి విద్యుత్ సబ్‌స్టేషన్ ముందు రైతులు గత 15 రోజుల నుంచి విద్యుత్ అంతరాయంతో వేసుకున్న పంటలు వేరుశనగ, మిరప, పత్తి పంటలు ఎండిపోతున్నాయని అధికారులు స్పందించకపోవడంతో రైతులు ఆవేదన వ్యక్తం చేస్తూ సబ్‌స్టేషన్ ముందు ధర్నా చేపట్టారు. ధర్నా కార్యక్రమానికి బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి డికె.స్నిగ్ధరెడ్డి సంఘీభావం తెలిపి మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం 24 గంటల విద్యుత్ అందిస్తామని పలు సమావేశంలో చెబుతున్న మీరు ఎందుకు ఇవ్వడం లేదని అధికారులపై తీవ్రంగా మండిపడ్డారు. రాష్ట్ర ప్రభుత్వం చెబుతున్న 24 గంటల విద్యుత్ ఇక్కడ మాత్రం కనీసం 10 గంటల కూడా విద్యుత్ రావడం లేదన్నారు. అసలే వర్షాలు లేక రైతులు ఇబ్బందులు పడుతుంటే మీరు మాత్రం రైతులకే సహకరించడం లేదన్నారు. రైతులను దృష్టిలో ఉంచుకొని విద్యుత్ సమస్యను పరిష్కారం చేసి రైతులను ఆదుకోవాలని విద్యుత్ ఉన్నతాధికారులకు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు రాజేష్, బీజేపీ సీనియర్ నాయకులు మిర్జాపురం రామచంద్రారెడ్డి, సుధాకర్‌రెడ్డి, రాఘవేందర్‌రెడ్డి, మహానంది, పాండు, తిమ్మారెడ్డి, బసిరెడ్డి, హానిమిరెడ్డి, అది మల్లారెడ్డి తదితరులు ఉన్నారు.

## కోయిల్‌సాగర్‌లో వైపు కృష్ణమ్మ పరుగులు..

**- ప్రాజెక్టులో 31.8 ఫీట్లకు తగ్గిన నీటిమట్టం ..**

**- అయకట్టుకు కొనసాగుతున్న నీటిసరఫరా..**

**దేవరకద్ర,అక్టోబరు 12 ప్రభాతవార్త:** జిల్లాలోని భారీ నీటిపారుదల కోయిల్‌సాగర్ ప్రాజెక్టు నీటిమట్టం గురువారం నిలుకడగా ఉంది.జూరాల నుండి కోయిల్‌సాగర్‌కు మళ్ళీ వారం రోజుల క్రితం నీటిసరఫరాను ప్రారంభించారు.అలాగే ప్రాజెక్టు నుండి ఆయకట్టుకు కుడి,ఎడమ కాలువల ద్వారా నీటి సరఫరా కొనసాగుతూ ఉంది.దీంతో ప్రాజెక్టులోకి నీరు వచ్చి చేరడం,ప్రాజెక్టు నుండి నీరు ఆయకట్టుకు వెళ్ళడంతో ప్రాజెక్టులో నీరు నిలుకడగా ఉండటానికి ఆస్కార మేర్పడింది. ప్రాజెక్టులో నీటిమట్టం 31.8 ఫీట్లు ఉంది.ప్రాజెక్టు నీటి నిల్వస్థోమత 32.5 ఫీట్లు.

## ఈ నెల 15 నుండి శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి నవరాత్రి ఉత్సవాలు



**మల్దకల్,అక్టోబర్,ప్రభాతవార్త :** మల్దకల్ మండల కేంద్రంలో వెలిసిన శ్రీవాసవి కన్యకా పరమేశ్వరి దేవి దేవస్థానంలో ఈ నెల 15 నుండి 24 వరకు నవరాత్రి ఉత్సవాలు జరుగుతాయని పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు మనసాని నాగరాజు వెంకటేష్ యువజన సంఘం అధ్యక్షులు ప్రవీణ్ కుమార్ మహిళా సంఘం అధ్యక్షులు ఇల్లూరు పద్మజ ఒక రాజరాజేశ్వరి 18న లలితాదేవి,19న అన్నపూర్ణాదేవి,20 శ్రీసం`స్వతి దేవి,సాయంత్రం శ్రీ ధనలక్ష్మీ దేవి అలంకారంలో అలాగే 21 న శ్రీ వెంకటేశ్వర స్వామి,22న దుర్గాదేవి,23 న మహిషాసుర మర్దని,24న శ్రీవాసవి మాత దేవి అలంకారంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తారని తెలిపారు.ప్రతిరోజు సాయంత్రం కుంకుమార్చన నిర్వహిస్తున్నట్లు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తరించాలని వారు కోరారు.

## పీయూలో మేరీ మట్టి..మేరీ దేశ్..

**మహబూబ్‌నగర్ బ్యూరో, అక్టోబర్ 12, ప్రభాతవార్త:** పాలమూరు విశ్వవిద్యాలయ పరిధిలోని డిగ్రీ, పీజీకళాశాల ఎన్ఎస్ఎస్ వలంటీర్లు , ఎన్ఎస్ఎస్ సెల్ ఆధ్వర్యం లో మేరీ మట్టి మేరీ దేశ్ అమృత్ కలశ్ యాత్రలో భాగంగా పీయూ ప్రధాన ముఖద్వారం నుంచి అలంక రించిన కలశాలతో పరిపాలనా భవనం వరకు భారీ




ర్యాలీ నిర్వహించా రు. ఈ కార్యక్రామానికి ముఖ్య అతి థిగా వీసీ లక్ష్మీకాంత్ రాథోడ్ హాజరయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత అన్ని రంగా ల్లో రాణించాలని భారత దేశ సంప్రదాయ సంస్కృతిని అలవర్చుకోవాలని , దేశ సమగ్రతకు పాటు పడాలని సహజ వనరులను భవిష్యత్ తరాలకు అందించా లని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ గిరిజామంగతయారు, ఓఎస్‌డీ మధుసూదన్`రెడ్డి, ఎన్ఎస్ఎస్ కో ఆర్డినేటర్ డా. కే ప్రవీణ, పీజీ కళాశాల ప్రిన్సిపాల్ డా. చంద్రకిరణ్, ఎంఈడీ కళాశాల ప్రిన్సిపాల్ బషీర్‌అహ్మద్, ప్రోగ్రాం ఆఫీసర్లు రవికుమార్, డా,ఎస్ఎన్ అర్జున్‌కుమార్, గాలెన్న, డా.శివకుమార్‌సింగ్, జ్ఞానే శ్వర్, డా రాఘవేందర్‌రెడ్డి, నాగరాజు, ఆచారి, వీణ, నిరంజన్‌గౌడ్, అధ్యాపకులు డా జంగం విశ్వ నాథ్, డా. నాగసుధ, కరుణాకర్‌రెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.

## సైబర్ వలలో హోటల్ యజమాని..

**వెల్దండ,అక్టోబర్12 ప్రభాతవార్త:**సైబర్ వలలో హోటల్ యజమాని చిక్కి రూ.25,200 పొగొట్టుకున్నారు. వివరాల్లోకి వెళితే... మండల పరిధిలోని రాఘాయిపల్లి గ్రామ సమీపంలో జాతీయ రహదారిపై రాఘాయిపల్లి గేటు సమీపంలో అభిష్టా హోటల్ యజమాని కమ్మేకర్ వినయ్‌రాజ్‌కు బుధవారం 12గంటల సమయంలో అపరిచిత వ్యక్తి ఫోన్‌చేసి నేను ఇండియన్ ఆర్మీలో కెప్టన్‌గా విధులు నిర్వర్తిస్తున్నానని మాట్లాడుతూ హోటల్ సమీపంలో ఆర్మీ చెక్‌పోస్టు ఏర్పాటు చేయడమైందని, మేము ఇక్కడ ఉంటామని, మీ హోటల్ ద్వారా ఫుడ్ కావాలన్నారు. దీంతో ఫుడ్ తయారు చేశామని హోటల్ యజమాని అపరిచిత వ్యక్తి ఫోన్ చేసి మాట్లాడారు. డబ్బులు ఏలా చెల్లిస్తారని అడుగగా ఫోన్ పే ద్వారా మీకు పంపిస్తాననని చెప్పడంతో స్కానర్ పంపించారు. కానీ స్కానర్ స్కాన్ కావడం లేదు మీ నెంబరు నుంచి ఈ నెంబరు ఒక రూ॥యి సెండ్ చేయమని చెప్పడంతో రూపాయి సెండ్ చేశారు. వెంటనే అతని ఖాతాలో నుంచి రూ.25,200లు బదిలీ అయ్యాయి. మోసపోయానని గుర్తించి గురువారం పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ శ్రీనివాస్ తెలిపారు.

## మహిళా కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షురాలుగా మానస...

**వంగూరు, అక్టోబర్ 12 ప్రభాతవార్త:**కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి మహిళా అనే ఆలోచన లేకుండా తన స్థాయిలో ధైర్యంగా ముందుకు సాగుతూ మండలంలోనే కాకుండా నియోజకవర్గ స్థాయిలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేసిన మానస సేవలను గుర్తించిన జిల్లా కాంగ్రెస్ పార్టీ మహిళా ఉపాధ్యక్షురాలుగా నియమించారు. గురువారం అచ్చంపేట పట్టణంలోడీసీసీ జిల్లా అధ్యక్షులు, అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ, మహిళా అధ్యక్షురాలు సునిత, తాడూర్ జెడ్పీటీసీ రోహిణి గోవర్ధన్‌రెడ్డి



లు మానసకు జిల్లా ఉపాధ్యక్షురాలుగా నియమిస్తూ నియామక పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా మానస మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో గతంలో పనిచేసిన దాని కంటే ఎక్కువగా కష్టపడి అచ్చంపేట కోటపై కాంగ్రెస్ జెండాను ఎగురవేసి వంశీకృష్ణ గెలుపుకు కృషి చేస్తానన్నారు.

## ఎస్టీసెల్ అధ్యక్షులుగా శంకర్

**వెల్దండ, అక్టోబర్ 12 ప్రభాతవార్త:**మండల కాంగ్రెస్ పార్టీ ఎస్టీసెల్ అధ్యక్షులుగా మర్రిగుంత తాండకు చెందిన ఇస్లావత్ శంకర్‌నాయక్‌ను నియమిస్తూ సీడబ్ల్యూసీ ప్రత్యేక ఆహ్వానితులు, ఏఐసీసీ కార్యదర్శి చల్లా వంశీచంద్‌రెడ్డి ఆదేశాల మేరకు గురువారం మండల కా ంగ్రెస్ పార్టీ కార్యా లయంలో మండల అధ్యక్షులు మోతిలాల్‌నాయక్ శంకర్‌నాయక్ నియామక పత్రం అందించారు. ఈ సందర్భంగా శంకర్‌నాయక్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో సహకరించిన మాజీ ఎమ్మెల్యే చల్లా వంశీచం



ద్‌రెడ్డితో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి శేఖర్, కిసాన్ సెల్ అధ్యక్షులు పర్వత్‌రెడ్డి, సింగిల్‌విండో డైరెక్టర్ మట్ట వెంకటయ్యగౌడ్, సేవాదల్ జిల్లా ఉపాధ్యక్షులు పుల్లయ్య, మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు మధుసూదన్‌రెడ్డి, శ్రీనివాస్‌యాదవ్, రమేష్, ఎర్ర శ్రీను, నారాయణ, చందర్‌తో పాటు తదితరులు ఉన్నారు.

## బాలికల ఉన్నత పాఠశాలలో బతుకమ్మ సంబరాలు

**వీపనగండ్ల,అక్టోబర్ 13,ప్రభాతవార్త :** వీపనగండ్ల మండల కేంద్రంలోని బాలికల ఉన్నత పాఠశాలలో బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు మంజుల,నాగేశ్వరమ్మ మాట్లాడుతూ తెలంగాణ సాంప్రదాయ బద్ధమైన పండుగా బతుకమ్మను రకరకాల పూలతో తీర్చిదిద్దినందుకు గాను విద్యార్థులను ప్రధానోపాధ్యాయురాలు, ఉపాధ్యాయురాలు విద్యార్థులను అభినందించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది కమలమ్మ,నాగేశ్వరమ్మ,రాజస్వప్న ఉపాధ్యా బృందం పాల్గొన్నారు.



# ఘనంగా బతుకమ్మ సంబరం..

**- ఆటపాటలతో హోరెత్తివచిన విద్యార్థులు**

**దేవరకద్ర,అక్టోబరు 12 ప్రభాతవార్త:** దేవరకత్ర మండలం డోకూర్ తపోవన్ ఉన్నత పాఠశాలలో గురువారం బతుకమ్మ సంబరాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా వివిధ పూలతో శోభాయమానంగా అలంకరించిన బతుకమ్మలకు పూజలు నిర్వహించి విద్యార్థులు వివిధ సంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు.ఆటపాటలతో సందడి చేశారు.పాటలకు అనుగుణంగా విద్యార్థులు నృత్యాలు చేసి అందరి దృష్టిని ఆకర్షించారు.దీంతో పాఠశాల ఆవరణ బతుకమ్మల సందడితో హోరెత్తిపోయింది.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్స్‌పాల్ వర్కుటి నిరంజన్‌రెడ్డి,ఉపాధ్యాయులు చంద్రయ్య,రామకృష్ణ, నరసింహ్ములు, నాగరాజు, పావని, అనురాధ, స్వప్న, కల్యాణి,సబిహా, మాదురి,దీప్తి,అనిత,ఉమ,శిరిష తదితరులు పాల్గొన్నారు.

**ఆయా గ్రామాలలోని పాఠశాలలో..**

దేవరకద్ర మండలంలోని ఆయా గ్రామాలలోని వివిధ పాఠశాలతో గురువారం బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు.వివిధ పూలతో శోభాయమానంగా అలంకరించిన బతుకమ్మలకు పూజలు నిర్వహించి విద్యార్థులు వివిధ సంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు.ఆటపాటలతో సందడిచేశారు.బోడ్డెమ్మలువేశారు.దీంతో ఆయా పాఠశాలలు బతుకమ్మల సందడితో కనిపించాయి.ఈ కార్యక్రమంలో విద్యార్థులతో పాటు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



తపోవన్ పాఠశాలలో బతుకమ్మ బోడ్డెమ్మ వేస్తున్న విద్యార్థులు




తపోవన్ పాఠశాలలో బతుకమ్మలను తీసుకవస్తున్న విద్యార్థులు

# ప్రజా సమస్యలపై సర్వసభ్య సమావేశం...

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, అక్టోబర్ 12 ప్రభాతవార్త:**నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని ఎంజెఆర్ ఫంక్షన్‌హాల్‌లో జిల్లా ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం గురువారం నిర్వహించారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి అందుబాటులో ఉన్నందున సర్వసభ్య సమావేశంలో ఎలాంటి తీర్మానాలు ప్రవేశ పెట్టకుండా ప్రజలకు అత్యావసర శాఖలపైన సభ్యుల సూచనలపై చర్చించి ప్రభుత్వానికి నివేధికలను పంపనున్నట్లు జిల్లా పరిషత్ చైర్ పర్సన్ శాంతకుమారి తెలిపారు. ప్రజలకు అత్యవసర సేవలకు వినియోగానికి అవసరమైన శాఖల సమీక్షను నిర్వహించేందుకు సభ్యులు చర్చించారు. జిల్లా వైద్య ఆరోగ్య, జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ, జిల్లా పౌర సరఫరాల, పరిశ్రమలు, మిషన్ భగీరథ ఆర్‌డబ్ల్యూఎస్, ఇరిగేషన్, కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్, పాలమూరు-రంగారెడ్డి, చెన్నకేశవ, ఉమా మహేశ్వర, మహిళా శిశు సంక్షేమ శాఖల సమస్యలపై సమీక్షించారు. ఈ సందర్భంగా జెడ్పీ చైర్ పర్సన్ శాంతకుమారి మాట్లాడుతూ శాఖలకు సంబంధించిన అంశాలను ప్రజల అత్యావసర పనులను సభ్యులతో చర్చించి, ప్రభుత్వానికి నివేధికలు పంపనున్నట్లు ఆమె తెలిపారు. జిల్లా పరిషత్ సీఈఓ ఊష మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున సభ్యులు ఎవరు కూడా పార్టీల ప్రభుత్వం పేరు, వారీగా దూషణలు చేసుకోకూడదని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ బాలాజీసింగ్, ఉమ్మడి జిల్లా డీసీఎంఎస్ ప్రభాకర్‌రెడ్డి,జెడ్పీటీసీలుశ్రీశైలం,దయాకర్‌రెడ్డి, రాంబాబు, అనురాధ, లక్ష్మమ్మ, కేవీఎన్‌రెడ్డి, ప్రతాప్‌రెడ్డి, మంత్రియానాయక్, నేజమ్మ, గౌరమ్మ, భాగ్యమ్మ, రోహిణి, సుమిత్ర, రమాదేవి, ఎంపీపీలు కొమ్ము మధు, శ్రీనివాసులు, ఆయా శాఖల జిల్లా అధికారులు తదితరులు ఉన్నారు.




సమావేశంలో మాట్లాడుతున్న జెడ్పీ చైర్ పర్సన్ శాంతకుమారి

# న్యాయవాదికి ఆర్థికసాయం అందజేసిన తోటి న్యాయవాదులు...

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి,అక్టోబర్ 12 ప్రభాతవార్త:**నాగర్‌కర్నూల్ జిల్లా కోర్టులో పనిచేస్తున్న బోనాసి రామకృష్ణ అనే న్యాయవాదికి జిల్లా కోర్టులోని సీనియర్ మరియు జూనియర్ న్యాయవాదులు ఆయన వైద్య ఖర్చుల నిమిత్తం రూ.1లక్ష ఆర్థిక సహాయం అందించారు. న్యాయవాది రామకృష్ణకు గత వారం బ్రెయిన్ స్ట్రోక్ రావడంతో అతనిని హైదరాబాద్‌లోని ప్రైవేటు ఆసుపత్రిలో చేర్పించి వైద్య సహాయం అందించారు.అనంతరం వారం రోజుల పాటు తర్వాత ఆయన ఆసుపత్రి నుంచి డిశ్చార్జ్ తన స్వగ్రామం పాలెంలోని ఇంట్లో విశ్రాంతి తీసుకుంటున్నారు. న్యాయవాదికి ఎడమకాలు పూర్తిగా పనిచేయకపోవడంతో అతను బెడ్ రెస్ట్‌లోనే ఉన్నారు. న్యాయవాదులు చందాలు వేసుకొని రూ.1 లక్ష నగదు ఆర్థిక సహాయాన్ని ఆయన ఇంటికి వెళ్లి అందించారు. కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు బి.రాజశేఖర్, వి.రాధకృష్ణ, ఎం.శ్రీనివాసులుగుప్త, బార్ సెక్రటరి ఏ.పర్వత్‌రెడ్డి, కె.కాంతారావు, ఎం.శేఖరయ్య, బోనాసి రామచందర్, జూనియర్ న్యాయవాదులు పౌన్నమి కృష్ణ, బంగారయ్యగౌడ్, కంచె శంకర్, వెంకటస్వామి, రాజేష్, బాబునాయక్, రమేష్, రాజునాయక్, పవన్, జగదీశ్వర్, రజనీకుమార్, ఏ.కుమార్, వి.రాంబాబు, సాధిక్ తదితరులు ఉన్నారు.



ఆర్థిక సహాయం అందజేస్తున్న న్యాయవాదులు

# గుర్రంగడ్డ ప్రజలకు ఇచ్చిన మాట తప్పిన బిఆర్ఎస్..

**కాంగ్రెస్ పార్టీ గద్వాల తాలూకా కోఆర్డినేటర్ జెడ్పి చైర్ పర్సన్ సరిత**

**గద్వాల ప్రతినిధి,అక్టోబర్ 12,ప్రభాతవార్త :** గద్వాల నియోజకవర్గం గద్వాల మండల పరిధిలోని గుర్రంగడ్డ,బసాపురం గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఎమ్మెల్యే జడ్పి చైర్ సర్సన్ సరిత ఆధ్వర్యంలో అభయహస్తం కాంగ్రెస్ పార్టీ 6 గ్యారంటీ పథకాల ప్రచార కార్యక్రమాన్నికి శ్రీకారం చుట్టారు.గ్రామస్థులు సరితకు ఘన స్వాగతం సలికారు.ఈ సందర్భంగా జెడ్పి చైర్‌పర్సన్ సరితమ్మ మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఎన్నికల సమయంలో గుర్రంగడ్డ ప్రజలకు ఇచ్చిన మాట తప్పిన నాయకులకు ఓటు వేసి మరోసారి మోసపోవద్దని,గుర్రంగడ్డపై కుర్చీ వేసుకుని బ్రిడ్జ్ పనులు పూర్తి చేస్తామని ఇంతవరకు పూర్తి చేయాలని బిఆర్ఎస్ నాయకులకు బుద్ధి చెప్పాలన్నారు. నాలుగున్నర కోట్ల ప్రజల బాగు పడడానికి కాంగ్రాస్ తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిందని,మాటలు మాత్రం కోటలు దాటించే బిఆర్ఎస్,బిజెపి నాయకులు ఎన్నికలవేళ పర్యటన చేస్తూ ప్రజలను మభ్యపెట్టి ఓట్లు పొందే ప్రయత్నం చేస్తున్నారు ప్రజలారా వీరి పట్ల జాగ్రత్త ఉండాలని సరిత సూచించారు.బీఆర్ఎస్ కు ఓట్లు వేస్తే బిజెపికి వేసినట్టే,కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే పేదలు ఇండ్లు నిర్మించుకోవడానికి రూ.5 లక్షలు ఇవ్వడం ఇష్టంలేని బిఆర్ఎస్ ప్రభుత్వం కుట్ర చేస్తూ3 లక్షలు రూపాయలు గృహలక్ష్మి పేరిట ఇస్తునమని అవి కూడా ఎన్నికల ముందు హామీ ఇవ్వడంతో ఇండ్ల నిర్మాణం జరిగిందేమి లేదు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ బండ్ల లక్ష్మీదేవి చంద్రశేఖర్ రెడ్డి,అమరావాయి కృష్ణరెడ్డి,లత్తిపురం వెంకట్రామిరెడ్డి, శ్రీనివాస్ గౌడ్,శెట్టి ఆత్మకూరు లక్ష్మణ్,కుర్మన్న, శంకర్, శివ, మహేష్, జనార్దన్, మన్యం, భీమేష్, నరేష్, కొండపల్లి రాఘవేంద్ర రెడ్డి, జమ్మిచేడు రాము,శెట్టి ఆత్మకూరు లక్ష్మణ్,పూడూరు ఎర్రవల్లి వెంకటేష్,కృష్ణ,జమ్మిచేడు బీసన్న,పూడూరు ఈశ్వర్,రాముడు,పరుషురాముడు,రవి,మల్లేష్ యాదవ్,శ్రీను,అనంతపురం రాముడు,రహీమ్,నారాయణ,రషీద్,ఆంజనేయులు,ఇమ్మానేయిల్,శేఖర్,పరుష,గోపాల్,విజయ్,వడ్డే జాని,వెంకటేష్,శ్రీనివాసులు,ఆంజనేయులు,నరేష్,రామకృష్ణ,మధు,మహిళలు,కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# తెలంగాణలో రజాకారుల రాజ్యం..

**బంగారు తెలంగాణ కాదు బంగారు కుటుంబం...**

**బిజెపి కేంద్ర రసాయనాలు అవసరాలు ఇంధన వనరులు**

**కొత్త పాత పునరుత్పత్తుల శాఖ సహాయ మంత్రి భగవంతు**

**మహబూబ్‌నగర్ బ్యూరో,అక్టోబర్ 12,ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్రంలో రజాకార్ల రాజ్యం నడుస్తుందని భారతీయ జనతా పార్టీ కేంద్ర రసాయన ఔషధ కొత్త పాత పునరుత్పత్తుల శాఖ సహాయ మంత్రి భగవంతు ఖుభ అన్నారు.గురువారం జిల్లా అధ్యక్షుడు వీర బ్రహ్మచారి అధ్యక్షతన నిర్వహించిన పత్రికా సమావేశంలో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మి.ఆర్.ఎస్ కాంగ్రెస్ రాజనీతి ఒకటేనని కుటుంబ అభివృద్ధి వాటి లక్ష్యమని అన్నారు.ప్రజల సంక్షేమం, అభివృద్ధి ఏ మాత్రం వారికి పట్టదని ఆయన విమర్శించారు.పది సంవత్సరాలు టిఆర్ఎస్ అధికారంలో ఉండి ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చకోవడంతో తెలంగాణ ప్రజల్లో ఆదరణ కోల్పోయిన బి.ఆర్.ఎస్ మరోసారి ఉచితల పేరుతో ఎన్నికల్లో గెలిచే ప్రయత్నం చేస్తుందన్నారు.తెలంగాణలో ఉన్న మంత్రులలో అత్యంత అవినీతి మంత్రి ఎవరైనా ఉన్నారు.అంటే పాలమూరు మంత్రి పేరు వస్తుందని అన్నారు.ప్రజల కోసం పనిచేసే నరేంద్ర మోడీనాయకత్వంలోని అవినీతిరహిత పాలన తెలంగాణ సమాజం కోరుకుంటుందని వారన్నారు.అలాంటి నాయకత్వం ఉన్న భారతీయ జనతా పార్టీ సర్కారు రావాల్సిన అవసరం తెలంగాణలో ఎంతైనా ఉందని ఆయన కొనియాడారు.ఈ సమావేశంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జి పద్మాజా రెడ్డి,ఎగ్గని నర్సింలు,పార్లమెంటు కన్వీనర్ దోకూరు పవన్ కుమార్ రెడ్డి,జిల్లా అధ్యక్షులు వీర బ్రహ్మచారి జిల్లా ఉపాధ్యక్షులు,క్రిస్టియ నాయక్,కృష్ణ వర్ధన్ రెడ్డి,జిల్లా కోశాధికారి ఎస్ పాండురంగారెడ్డి,పాలమూరు అసెంబ్లీ కన్వీనర్ వి ఎల్ ఎన్ రాజు రెడ్డి,అసెంబ్లీ కన్వీనర్ అచ్చుగట్ల అంజయ్య,నాయకులు బురుజు రాజేందర్ రెడ్డి,సురేందర్ రెడ్డి,ఎడ్ల కృష్ణయ్య,బుచ్చిరెడ్డి,జామ్ శ్రీనావాసులు,కందూరు రమేష్,నారాయణరెడ్డి పాల్గొన్నారు.




సమావేశంలో మాట్లాడుతున్న కేంద్ర సహాయ మంత్రి భగవంతు

## ఎన్నికల బృందాలు విధుల్లో చేరాలి..

**- వీసీలో ఎన్నికల అధికారి, కలెక్టర్ జి రవినాయక్**

**మహబూబ్‌నగర్ బ్యూరో, అక్టోబర్ 12, ప్రభాతవార్త;** రాష్ట్ర శాసనసభ ఎన్నికల సందర్భంగా అన్ని రకాల ఎన్‌ఫోర్స్‌మెంట్ బృందాలు శుక్రవారం ఉదయం 11 గంటల వరకు విధుల్లో చేరాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ జి రవినాయక్ ఆదేశించారు. గురువారం ఆయన నూతన కలెక్టరేట్ కార్యాలయంలో ఎన్నికల కోసం నియమించబడిన సర్వేలెన్స్, ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు, వీడియో వీవింగ్ బృందాలు, ఎం సీసీ బృందాలతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. కార్యక్రమంలో రిటర్నింగ్ అధికారి ఆర్డీవో అనిల్‌కుమార్, స్పెషల్ కలెక్టర్ నటరాజ్, అదనపు కలెక్టర్ మోహనరావు, ఏఎస్పీ రాములు, డీఎస్పీ మహేశ్,రమణారెడ్డి పాల్గొన్నారు.



## ఆడబిడ్డ పెండ్లికి అభిమన్యుడి ఆర్థికసాయం



**మహబూబ్‌నగర్ బ్యూరో, అక్టోబర్ 12, ప్రభాతవార్త:** రాజాపూర్ మండల కేంద్రానికి చెందిన మహ్మద్ అమీర్‌బేగం పాషా కుమార్తె ఫరహానా బేగం వివాహానికి బీఆర్ఎస్ పార్టీ యుతనేత, ఎంపీటీసీ చించోడ్ అభిమన్యురెడ్డి రూ.10వేల ఆర్థికసాయం ప్రకటించారు. ఈమేరకు అభిమన్యు యువసేన సభ్యులు గురువారం పెండ్లి కూతురు ఇంటికి చేరుకొని రూ.10వేల నగదును అందజేశారు. కార్యక్రమంలో కోఆప్షన్ అల్తాఫ్‌బేగ్,ఏఎంసీ డైరెక్టర్ అల్లెతిరుపతయ్య, బీఆర్ఎస్‌పార్టీ మండలఉపాధ్యక్షుడు రాచమల్ల యాదగిరి, విజయ్ కుమార్,నవీన్‌కుమార్, మల్లెపాగ యాదయ్య, లక్ష్మయ్య, అహ్మద్ ఇమ్రాన్, భీమగల్ల రాజు, నాయకులు పాల్గొన్నారు.

## దేవరకద్ర వ్యవసాయ మార్కెట్ ధరలు

**దేవరకద్ర,అక్టోబరు 12 ప్రభాతవార్త:** దేవరకద్ర వ్యవసాయ మార్కెట్‌యార్డుకు గురువారం రైతులు 7 కింటాళ్ల ఆముదాలను విక్రయానికి తీసుకవచ్చారు.కింటాల్ ఆముదాలకు అత్యధికంగా రూ.5469 ధర పలికింది.అలాగే అతితక్కువగా రూ.5409 ధర పలికినట్లు మార్కెట్ అధికారులు తెలిపారు.

## 4సెల్ పోన్లు రీకవరి... బాధితులకు అప్పగింత...



**కల్వకుర్తి, అక్టోబర్ 12 ప్రభాతవార్త:**కల్వకుర్తి పోలీస్ స్టేషన్ పరిధిలో పొట్టుకున్న 4 స్మార్ట్ పోన్ల ను సీఈఐఆర్ అప్లికేషన్ ద్వా రా గుర్తించి ఎస్ఐ రమేష్ ఆధ్వర్యంలో రీ కవరి చేశారు. గురువారం దొ రికిన పోన్ల బాధితులను గుర్తించి వారికి సమాచారమిచ్చి పోలీస్‌స్టేషన్‌లో వారి వారి పోన్లను ఎస్ఐ రమేష్ అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్మార్ పోన్లు వాడే వారు జాగ్రత్తగా ఉండాలని, ఎక్కడైన తమ మొబైల్ చోరీకి గురైతే స్థానిక స్టేషన్‌లో సమాచారమివ్వాలని, సీఈఐఆర్ అప్లికేషన్ ద్వారా పోన్లను రీకవరి చేసేందుకు వీలుంటుందన్నారు. కార్యక్రమంలో ఎస్ఐ రాజు, ఎండీ.దావుద్ తదితరులు ఉన్నారు.

## ఎడ్మ కిష్టారెడ్డి మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఆర్థిక సహాయం



**కల్వకుర్తి, అక్టోబర్ 12 ప్రభాతవార్త:**కల్వకుర్తి పట్టణానికి చెందిన కల్వకుర్తి డిపో ఆర్టీసీ ఉద్యోగి కరుణాకర్ ఇటీవల మృతి చెందారు.మృతుడి కుటుంబ సభ్యులను మునిస్పల్ చైర్మన్ ఎడ్మ సత్యం గురువారం పరామర్శించి కరుణాకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మృతుడి కుటుంబానికి ఎడ్మ కిష్టారెడ్డి మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా రూ.10 వేల ఆర్థిక సహాయాన్ని అందించారు. కార్యక్రమంలో ఆర్టీసీ కార్మికులు తదితరులు ఉన్నారు.

## బతుకమ్మ ఆటలతో పాఠశాలలకు ముగింపు..!!

**భూత్పూర్,అక్టోబర్12,ప్రభాతవార్త:**సమ్మెటీవ్ అసెస్‌మెంట్ ముగించుకుని రెట్టింపుఉత్సాహంతో బతతుకమ్మ, దేవశరన్న వరాత్రులు,దసరాఉత్సవాలకు ఈనెల14నుంచి25వరకు12రోజుల పాటు సెలవులకు వెళ్తున్న విద్యార్థులకు ఆయా పాఠశాలల యాజమాన్యాలు, కరస్పాండెంట్లు ఆయా పాఠశాలల్లో బాలబా లికలకు ఆట విడుపుగా బతుకమ్మ నిర్వహిస్తూ అనంతరం మరుసటిరోజు అనగా శనివారం నుంచి దసరా సెలవులు ప్రకటిస్తున్నారు. ఈ నేపథ్యంలో బాలికలు రంగురంగుల తీరొక్క పువ్వుల తో అందంగా ముస్తాబై పాఠశాల చివరి రోజైన శుక్రవారం తమ పాఠశాలల్లో నిర్వహించే బతుకమ్మ సంబురాలకు సిద్ధమౌతున్నారు.

## అంత్యక్రియలకు అభిమన్యురెడ్డి ఆర్థికసాయం

**మహబూబ్‌నగర్ బ్యూరో, అక్టోబర్ 12, ప్రభాతవార్త:** రాజాపూర్ మండలంలోని వివిధ కారణాలో ఇద్దరు మృతి చెందగా బాధిత కుటుంబాలకు తన సానుభూతిని ప్రకటించి బాధిత కుటుంబాలకు రూ.5వేల చొప్పున బీఆర్ఎస్ యువనేత, ఎంపీటీసీ చించోడ్ అభిమన్యురెడ్డి ఆర్థికసాయం ప్రకటించారు. వివరాల్లోకి వెళ్తే..రాఘవపూర్ గ్రామానికి చెందిన తాళ్లగడ్డ లింగమయ్య గౌడ్ (74) అనారోగ్యంతో మృతిచెందారు. అదేవిధంగా ముదిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన పద్మమ్మ అనారోగ్యంతో మరణించారు. ఇరువురు కుటుంబాలను బీఆర్ఎస్ యువనేత, ఎంపీటీసీ చించోడ్ అభిమన్యురెడ్డి రూ.5వేల చొప్పున ప్రకటించగా అభిమన్యు యువసేన సభ్యులు బాధిత కుటుంబాలకు అంత్యక్రియలకు ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ శ్రీనివాసులు, అభిమన్యు యువసేన మండలాధ్యక్షుడు రామకృష్ణగౌడ్, ఉపసర్పంచ్ ప్రియాంకచిరంజీవి, అభిమన్యు యువసేన గౌరవాధ్యక్షుడు వెంకటయ్య గౌడ్, వార్డు సభ్యులు కేశవులు, లాలు, కరుణాకర్ గౌడ్, శ్రీను, రాజుగౌడ్, శివకుమార్, శేఖర్, కటిక రవి, పోచయ్య, పాండు పాల్గొన్నారు.



మొర్గిలో బతుకమ్మ సంబరాలు జరుపుకుంటున్న విద్యార్థులు

## నాగల్‌గిద్దలో ఘనంగా బతుకమ్మ సంబరాలు

**నాగల్‌గిద్ద, అక్టోబరు 12, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన నాగల్‌గిద్దతో పాటు మండలంలోని మొర్గి గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు బతుకమ్మ వేడుకలను ఘనంగా ఆనందోత్సవాలతో జరుపుకున్నారు. గురువారం మొర్గి మోడల్ పాఠశాలలో, మండల కేంద్రమైన నాగల్‌గిద్దలోని గాయత్రి పాఠశాలలో విద్యార్థినిలు బతుకమ్మ వేడుకలను జరుప ుకున్నారు. రంగు రంగు పూలతో అలంకరించిన బతుకమ్మల చుట్టూ పాటలు పాడుతూ సంబరాలు జరుపుకున్నారు. కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రిన్సిపాల్‌లు రమేష్, సంగమేష్, ఉపాధ్యాయులు హన్మంత్‌రావు, జగన్, దత్తు, తుకారాం, ప్రియాంక, గంగామణి, మమత, రీనా, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా పిడిఎస్‌యు 49వ ఆవిర్భావ దినోత్సవం



సంగారెడ్డిలో పిడిఎస్‌యు జండాను ఆవిష్కరిస్తున్న దృశ్యం

**సంగారెడ్డి టౌన్, అక్టోబరు 12, ప్రభాతవార్త:** ప్రగతి శీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పిడిఎస్‌యు) ఆవిర్భవించి నేటికి 49 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా జిల్లా కేంద్రమైన సంగారెడ్డి పట్టణంలో గురువారం ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. పట్టణంలోని ఐబి వద్ద పిడిఎస్‌యు జండాను జిల్లా సంఘం అధ్యక్షులు ఎం సురేష్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ ఎందరో ఉద్యమ త్యాగ ఫలితంగా, ఎందరో అమరవీరుల చూసిన బాటలో జార్జిరెడ్డి, శ్రీపాద, శ్రీహరి జంపాల, చంద్రశేఖర్ లాంటి విద్యార్థులు త్యాగాలతో పిడిఎస్‌యు ఏర్పడిందన్నారు. విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి పిడిఎస్‌యు చేస్తున్న పోరాటాలు ఎనలేవివిగా ఉన్నాయన్నారు. ప్రత్యేక తెలంగాణ సాధనలో పిడిఎస్‌యు కార్పోరేటీకరణను వ్యతిరేకంగా ఎన్నో పోరాటు నిర్వహిస్తోందన్నారు. కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న విద్యార్థి వ్యతిరేక విధానాలను ఎండగడుతూ వస్తున్నామన్నారు. కేంద్రంలో రెండవ మారు బిజెపి అధికారంలోకి రాగానే విద్యారంగాన్ని నిర్వీర్యం చేసూన ఆశాస్త్రీ భావాలను, మూడనమ్మకాలను పెంపొందించే నూతన జాతయ విద్యా విధానం తీసుకొచ్చి విద్యా ప్రయివేటీకరణ, కాషాయీకరణ ంఐసే నడుపుతోందని దుయ్యబట్టారు. కార్యక్రమంలో పిడిఎస్‌యు జిల్లా ఉపాధ్యక్షులు సందీప్, జిల్లా, డివిజన్ నాయకులు మల్లేశ్వరి, శివ, సమీ, సిద్దేశ్వర్, ఆనంద్, శ్రీనిధి, వంతన, సంధ్య, ఆకాష్, ప్రవీణ, శ్రీకాంత్, అస్లాం, నవీన్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలల్లో బతుకమ్మ సంబరాలు

**ఝరాసంగం, అక్టోబరు 12, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన ఝరాసంగంతో పాటు మండలంలోని ఆయా గ్రామాల్లోని ప్రభుత్వ, ప్రయి వేటు పాఠశాలల్లో గురువారం బతుకమ్మ వేడుకలను విద్యార్థులు, ఉపాధ్యాయులు ఘనంగా జరుపుకున్నారు. దసరా సెలవులు ప్రారంభం అవుతుండటంతో పాఠశాలకు చివరి రోజైన గురువారం విద్యార్థులు రంగు రంగు పూలతో అందంగా అలంకరించిన బతుకమ్మల చుట్టూ ఆటలు పాడుతూ, పాటలు పాడుతూ వేడుకులను ఉత్సాహంగా జరుపుకున్నారు. విజ్ఞాన జ్యోతి మోడల్ స్కూల్‌లో విద్యార్థులు సంబరాలు మిన్నంటాయి. ఆయా కార్యక్రమాల్లో ఉపాధ్యాయులు విష్ణువర్ధన్‌రెడ్డి, రత్నయ్య, రాంచందర్ భీంవంశీ, వెంకటేశ్వర్లు, బొగ్గుల నాగన్న పాల్గొన్నారు.

### శెల్గిర జడ్పీహెచ్‌ఎస్‌లో..

**ఝరాసంగం, అక్టోబరు 12, ప్రభాతవార్త:** మండలంలోని శెల్గిరా గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం విద్యార్థులు బతుకమ్మ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. రంగు రంగు పూలు, రంగురంగు కాగితాలతో అందంగా బతుకమ్మలను పేర్చుకుని బతుకమ్మల చుట్టూ ఆటలు ఆడుతూ, పాటలు పాడుతూ సంబరాలు చేసుకున్నారు. అనిత, ఉపాధ్యాయులు నరసప్ప, మంజుల, విద్యార్థులు పాల్గొన్నారు.

## సర్పంచ్‌ను పరామర్శించిన బిఆర్ఎస్ నేతలు

**మనూర్, అక్టోబరు 12, ప్రభాతవార్త:** అనారోగ్యానికి (కిడ్నీ శస్రనత చికిత్స) గురై ఆసుపత్రిలో చికిత్స అందుకుని ఇంట్లో విశ్రాంతి తీసుకుంట్ను మండలంలోని ఉసిరికెపల్లి సర్పంచ్ రాజేందర్‌ను గురువారం బిఆర్ఎస్ నాయకులు పరామర్శించారు. ఉసిరికెపల్లి గ్రామంలోని సర్పంచ్ రాజేందర్ పాటిల్ నివాసానికి బిఆర్ఎస్ యువ నాయకులు మహారెడ్డి రోషన్‌రెడ్డి, మండల బిఆర్ఎస్ అధ్యక్షులు విఠల్‌రావు పాటిల్, ధర్యాన్ సర్పంచ్ సిద్దేశ్వర్, తోర్నాల్ ఉప సర్పంచ్ మోసిన్, గ్రామ పార్టీ నాయకులు వెంకట్‌రావు పాటిల్, అనిల్, దిలీప్ పాటిల్, కిషన్‌రావు పాటిల్, సమ్మీ, నియోజకవర్గ బిఆర్ఎస్‌వి అధ్యక్షులు అంజూగౌడ్‌లు చేరుకుని రాజేందర్ పాటిల్ ఆరోగ్య పరిస్థితిని అడిగితెలుసుకున్నారు.

## ముఖ్యమంత్రి కెసిఆర్‌ను సభలో నిలదీస్తాం

### ఆల్‌ఇండియా ఫార్వర్డ్‌బ్లాక్ నాయకులు గవ్వ వంశీధర్‌రెడ్డి

**హుస్నాబాద్, అక్టోబరు12, ప్రభాతవార్త**

ఈ నెల సెంటిమెంట్‌గా హుస్నాబాద్ నియోజకవర్గమైన హుస్నాబాద్ బహిరంగసభలో ముఖ్యమంత్రి కెసిఆర్‌ను నిలదీయనున్నట్లు ఆల్‌ఇండియా ఫార్వర్డ్‌బ్లాక్ రాష్ట్ర నాయకులు గవ్వ వంశీధర్‌రెడ్డి ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హుస్నాబాద్ ప్రాంతం ఎన్నికల విషయంలో సెంటిమెంట్ బాగానే ఉంది కానీ ఇక్కడి అభివృద్ధి విషయంలో మాత్రం ఎందుకు వెనక్కినెడుతున్నారని ఆయన ప్రశ్నించారు. హుస్నాబాద్ పట్టణంలోని ఎల్లమ్మచెరువు విషయంలో మినీట్యాంకుబందుగా ఎన్ని ఏండు పడుతుందని ప్రశ్నించారు. అదే తన స్వంత జిల్లాలోని కోమటిచెరువు మాత్రం హుటాహుటిన పూర్తి చేసుకుని హుస్నాబాద్‌ను మాత్రం ఎందుకు నిర్లక్ష్యం చేసారని ప్రశ్నించారు. ఇదే తరహాలో భీమదేవరపల్లి మండలం కొత్తకొండలోని వీరభద్రస్వామి దేవాలయంకు చేసిన అభివృద్ధి ఏమిటో చెప్పాలని ఆయన డిమండ్ చేశారు. దీంతో పాటు ప్రాజెక్టు విషయానికొస్తే గౌరవెళ్ళి ప్రాజెక్టును పూర్తి చేసేందుకు ఇంకా ఎంత కాలం సమయం పడుతుందో చెప్పాలని వంశీధర్‌రెడ్డి ప్రశ్నించారు. ఇవన్నీ విషయాలపై ప్రజలను చైతన్యం చేసేందుకు సిఎంను నిండుసభలో నిలదీయనున్నట్లు వంశీధర్‌రెడ్డి ప్రకటించారు.

## బిఆర్ఎస్‌తోనే అభివృద్ధి : ఎంపి

**మిరుదొడ్డి, అక్టోబర్ 12, ప్రభాతవార్త :** బిఆర్ఎస్‌తోనే అన్ని వర్గాలకు న్యాయం జరుగుతుందని మెదక్ ఎంపి కొత్త ప్రభాకర్‌రెడ్డి అన్నారు. గురువారం మండల పరిధిలోని ధర్మారం గ్రామంలో పెద్దమ్మ, బీరప్ప దేవాలయాను సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వీరా రెడ్డిపల్లిలో ముదిరాజ్, గౌడ సంఘం నాయకులు శాలువాలతో ఎంపిని సన్మానించారు. అనంతరంవీరారెడ్డిపేట మదిర మాద న్నపేటలో ఎంపి పర్యటించి కాలనీవాసుల సమస్యలు అడిగి తెలుసు కున్నారు. కాలనీలో నెలకొన్న సమస్యలను పరిష్కరిస్తానని తెలిపారు. ఆయన వెంట లక్ష్మీలింగం, జీడిపల్లి రవి, పుష్పబాగులు, వెంకటరెడ్డి, యాదగిరి, బాల మల్లేశంగౌడ్, పంజాల శ్రీనివాస్‌గౌడ్, లింగాల వెంకటరెడ్డి, బోయ శ్రీనివాస్, మురళి, రాజేశ్వర్‌రెడ్డి, నరేష్, కమలాకర్‌రెడ్డి, రాధాకృష్ణ, సాన యాదగిరి తదితరులు పాల్గొన్నారు.



ఎంపిని సన్మానిస్తున్న ముదిరాజ్ సంఘం నాయకులు



పర్వదినాల ఏర్పాట్లపై పురప్రముఖులతో చర్చిస్తున్న కార్పోరేటర్ పుష్పనగేష్

## పర్వదినాల ఏర్పాట్లపై కార్పోరేటర్ ప్రముఖులతో చర్చ

**రామచంద్రాపురం, అక్టోబరు 12, ప్రభాతవార్త:** ప్రతి సంవత్సరం లాగే ఈ సారి సైతం రామచంద్రాపురం డివిజన్ సంగే మార్కెట్‌లో ఏర్పాటు చేయనున్న బతుకమ్మ, దసరా, రావణ దహనకాండ కార్యక్రమాలు నిర్వాహణపై గురూరం కార్పోరేటర్ బూరుగడ్డ పుష్పనగేష్ డివిజన్ ప్రముఖులు, ఆలయాల కమిటీ బాధ్యులు, పురోహితులు బాలకృష్ణ, ఆయా కుల సంఘాల నాయకులతో చర్చలు నిర్వహించారు. రామచంద్రాపురం మందుములలో ఉన్న ఆంజనేయస్వామి వారి ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి పండగ ఏర్పాట్లపై చర్చించారు. ఈ నెల 21వ తారీఖన సాయంత్రం 5 గంటలకు బతుమక్క పండగను జరుపుకోవడానికి, 23న సోమవారం దసరా పండగను పురష్కరించుకుని సాయంత్రం 5.15 నిమిషాలకు జమ్మి పూజ, సాయంత్రం 6.30 గంటలకు రామచంద్రాపురం సండే మార్కెట్‌లో రావణ దహనకాండ జరుపుకొనుటకు తీర్మానించినట్లు కార్పోరేటర్ బూరుగడ్డ పుష్పనగేష్ ప్రకటించారు. కార్యక్రమంలో ఆలయ కమిటి అధ్యక్షులు లక్ష్మన్, పట్టణ అధ్యక్షులు ఆలూరి గోవింద్, సర్కిల్ అధ్యక్షులు పరమేష్, కారిక సత్యనారాయణ, శ్రీనివాస్‌గౌడ్, సోను గౌడ్, మావీన్ గౌడ్, బేకు యాదయ్య, కారికే యాదయ్య కురుమ, నర్సింహారెడ్డి, మహేందర్‌రెడ్డి, ఐలేష్ యాదవ్, ఎల్వర్తి మల్లేష్, మంగలి కుమార్, చాకలి నర్సింహా, గడ్డం కుమార్, రవి, సీఎం మల్లేష్, పెరిగి ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బతుకమ్మ వేడుకలు



పాఠశాలలో బతుమక్క వేడుకలు జరుపుకుంటున్న విద్యార్థులు

**పాపన్నపేట, అక్టోబరు 12, ప్రభాతవార్త:** విద్యార్థులు చదువుతో పాటు సంస్కృతిక కార్యక్రమాల్లో, సాంప్రదాయాలను అవర్చుకోవాల్సిన అవరసం ఉందని శ్రీవిద్య పాఠశాల ప్రిన్సిపాల్ రవీందర్ గుప్తా అన్నారు. గురువారం మండల కేంద్రమైన పాపన్నపేటలోని శ్రీ విద్య పాఠశాలలో బతుకమ్మ సంబరాలను ఘనంగా జరుపుకున్నారు. విద్యార్థులు రంగు రంగు వస్త్రాలను ధరించి రంగు రంగు పూలు, కాగితాలలో అందంగా బతుకమ్మలను పేర్చి ఆటలు, ఆడుతూ పాటలు పాడుతూ వేడుకలను ఆనందోత్సవాలతో ఘనంగా జరుపుకున్నారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ సుమన్, నిటలాక్షప్ప, వసుంధర, ఇందిరా, అనురాధ, ప్రియాంక, నవనీత, స్రవంతి, శ్రీలా, నిర్మల, రోజా, వనజ, సుజాత, రేణుక, జ్యోతి స్వప్న, విద్యార్థులు పాల్గొన్నారు.

### న్యాల్‌కల్ మండలంలో ..

**న్యాల్‌కల్, అక్టోబరు 12, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన న్యాల్‌కల్‌తో పాటు మండలంలోని చాల్కి గ్రామంలో గురువారం బతుకమ్మ వేడుకలను ఘనంగా ఆనందోత్సవాల మధ్య జరుపుకున్నారు. న్యాల్‌కల్‌లోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల, మండలంలోని చాల్కి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో గురువారం విద్యార్థులు బతుకమ్మ సంబరాలను ఘనంగా జరుపుకున్నారు. రంగు రంగు పూలు, కాగితాలతో బతుకమ్మలను అందంగా పేర్చుకుని పాఠశాల ఆవరణలో బతుకమ్మల చుట్టూ బొడ్డెమ్మ ఆటలు ఆడుకుంటూ సంబరాలను ఘనంగా జరుపుకున్నారు. కార్యక్రమంలో పాఠశాలల బాధ్యులు, విద్యార్థులు పాల్గొన్నారు.

### మాణిక్‌ప్రభు పాఠశాలలో ..

**జహీరాబాద్, అక్టోబరు 12, ప్రభాతవార్త:** పట్టణంలోని మాణిక్‌ప్రభు వీధిలోని మాణిక్ ప్రభు పాఠశాలలో గురువారం ముందస్తు బతుకమ్మ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఆర్యవైశ్య మహిళా సంఘం అధ్యక్షురాలు మారమ మార్ కల్పన, ఆత్మ కమిటి మాజీ డైరెక్టర్ పద్మజ, సాత్వి, మారుద్యోజి మహిళా సంఘం అధ్యక్షురాలు గంజి మంజులత, పాఠశాల ప్రధానోపాధ్యాయులు మారెల్లి వెంకటయ్య, పద్మశాలి సంఘం అధ్యక్షులు గడ్డం జనార్ధన్, కార్యదర్శి మనోహర్, కోశాధికారి గడ్డం నాందేవ్‌లు పాల్గొనగా విద్యార్థులు రంగు రంగు పూలు, కాగితాలతో అందంగా అలంకరించిన బతుకమ్మల చుట్టూ ప్రదిక్షణలు వేస్తూ ఆటలు ఆడుతూ పాటలు పాడారు. బతుకమ్మ పండగ ప్రాముఖ్యతను పలువురు వివరించారు.

## మాజీ మంత్రి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిన బిఆర్ఎస్ నేతలు



మాజీ మంత్రి చంద్రశేఖర్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరుతున్న బిఆర్ఎస్ నాయకులు

**జహీరాబాద్, అక్టోబరు 12, ప్రభాతవార్త:** పట్టణంలోని హమాలీ కాలనీ, ఫరీద్‌నగర్ కాలనీ, మండలంలోని జాడి మల్కాపూర్ గ్రామాలకు చెందిన బిఆర్ఎస, బిజెప్ శ్రేణులు గురువారం మాజీ మంత్రి, నియోజకవర్గ కాంగ్రెస్ ముఖ్య సమన్వయకర్త డాక్టర్ ఏ చంద్రశేఖర్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన ఆయా పార్టీల నాయకులకు చంద్రశేఖర్ పార్టీ ఖండువాలు కప్పి ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి చంద్రశేఖర్ మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రజా వ్యతిరేక విదానాలతో విసిగిపోయిన బిఆర్ఎస్ శ్రేణులు కాంగ్రెస్‌లో చేరుతున్నారన్నారు. వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమని, అన్ని వర్గాల సంక్షేమమే లక్ష్యంగా పాలన సాగుతుందని వివరించారు. కార్యక్రమంలో జడ్పీటిసి సభ్యులు నాగిశెట్టి రాథోడ్, ఎంపిటిసి సభ్యులు, నాయకులు హెగ్గెల్లి రాములు యాదవ్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ ఎండి ఖాజా, నాయకులు శుక్లవర్ధన్‌రెడ్డి, మక్సూద్, జావీద్, అక్బర్ హుస్సేన్, జాఫర్, అనంత నవీన్ కుమార్ పాల్గొన్నారు.

## విద్యార్థులకు పుస్తకాలు, పండ్ల పంపిణీ

**చిన్నకోడూరు, అక్టోబర్ 12, ప్రభాతవార్త :** మండల పరిధిలోని రామునిపట్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం ఎన్ఎస్‌యూఐ గ్రామ శాఖ అధ్యక్షులు కర్రె మధు అధ్వర్యంలో గురువారం విద్యార్థులకు పుస్తకాలు, పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎన్ఎస్‌యూఐ జిల్లా అధ్యక్షులు అజ్మత్ మాట్లాడుతూ ఎన్ఎస్‌యూఐ ఎప్పుడు విద్యార్థులకు అండగా ఉంటుందన్నారు. విద్యార్థులు మంచిగా చదువుకొని ఉన్నత స్థానాలకు చేరుకోవాలన్నారు. విద్యార్థులు ఎలాంటి సమస్యలు ఉన్న తమ దృష్టికి తేవాలన్నారు. విద్యార్థులు చదువుతో పాటు అన్ని రంగాల్లో ముందుండాలన్నారు. కార్యక్రమంలో ఎన్ఎస్‌యూఐ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు అజ్జు యాదవ్, అజ్మత్ అలీ, అజయ్, జయంత్, భాను, శేఖర్, సాయి. బన్నీ తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేస్తున్న ఎన్ఎస్‌యూఐ నాయకులు



బతుకమ్మ ఆడుతున్న ఆడపడుచులు

## బతుకమ్మ సంబరాల్లో ప్రభుత్వ పాఠశాలలు

**శివ్వంపేట, అక్టోబర్12 ప్రభాతవార్త:** ప్రభుత్వ పాఠశాలలకు ప్రభుత్వం శుక్రవారం నుండి దసరా సెలవులు ప్రకటించడంతో మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో గురువారం విద్యార్థులు బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించడం జరిగింది. బతుకమ్మ పండుగ సంబరాల సందర్భంగా విద్యార్థినిలు ప్రత్యేక వస్త్రాధారణలతో పాఠశాలలకు వచ్చి తీరొక్క పూలతో బతుకమ్మలను పేర్చి పూజలు చేసి సంప్రదాయబద్ధంగా తీసుకెళ్లి పాఠశాల క్రీడా మైదానంలో ఉంచి బతుకమ్మల చుట్టూ విద్యార్థినిలు బతుకమ్మ పాటలు పాడుతూ ఆడి పాడి ఉపాధ్యాయులతో కలిసి సందడి చేశారు. మండలంలోని కొంతాన్‌పల్లి ఉన్నత పాఠశాల, పిల్లుట్ల ప్రాథమిక పాఠశాల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, పలు గ్రామాల్లో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులు బతుకమ్మ సంబరాలు నిర్వహించడం జరిగింది. ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ ఏడాది బతుకమ్మ సంబరాలను పాఠశాలల్లో ఘనంగా నిర్వహించడం జరిగిందని పిల్లుట్ల పాఠశాల హెచ్ఎం సురేష్‌రెడ్డి, ప్రాథమిక పాఠశాల హెచ్ఎం రాజు తెలిపారు. బతుకమ్మ సంబరాల్లో పాల్గొన్న విద్యార్థినిలందరికీ సర్పంచులు పెద్దపులి రవి, గైనిబైటి శ్రీనివాస్‌గౌడ్, తదితరులు శుభాకాంక్షలు తెలిపారు.

## వెలుర్తిలో 12 లక్షల నగదు పట్టివేత





వివరాలు వెల్లడిస్తున్న తూప్రాన్ సీఐ శ్రీధర్

**వెల్దుర్తి, అక్టోబర్12 ప్రభాతవార్త:** మండల కేంద్రమైన వెల్దుర్తిలో పోలీసుల తనిఖీల్లో భాగంగా గురువారం తహశీల్దార్ కార్యాలయం వద్ద అనుమానాస్పదంగా ఉన్న కారును తనిఖీ చేయగా 12 లక్షల రూపాయల నగదు దొరకడంతో సీజ్ చేయడం జరిగిందని తూప్రాన్ సీఐ శ్రీధర్, స్థానిక ఎస్ఐ మధుసూదన్‌గౌడ్‌లు తెలిపారు. ఎలక్షన్ కమీషన్ అసెంబ్లీ ఎన్నికల నోటీఫికేషన్ జారీ చేయడంతో పోలీసులు తనిఖీలు ముమ్మరం చేశారు. తూప్రాన్ సీఐ శ్రీధర్, స్థానిక ఎస్ఐ మధుసూదన్‌గౌడ్‌ల ఆధ్వర్యంలో తనిఖీలు చేస్తుండగా అనుమానాస్పదంగా ఉన్న కారులో 12 లక్షల నగదు స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. కాగా మేడ్చెల్ జిల్లా శ్రీరంగవరం గ్రామానికి చెందిన ఎన్. వరలక్ష్మీ వెల్దుర్తి మండలంలోని ఉప్పులింగాపూర్ శివారులో భూమిని కొనుగోలు చేశామని, అట్టి భూమి రిజిస్ట్రేషన్ ఉండటంతో తహశీల్దార్ కార్యాలయానికి చేరుకోవడం జరిగిందని తెలిపారు. కాగా పట్టుబడ్డ 12 లక్షల రూపాయలను ఎన్నికల నియమావళి కమిటీకి అప్పగిస్తామని అన్నారు.

## మండలంలో ఎక్సైజ్ అధికారుల తనిఖీలు



తనిఖీలు నిర్వహిస్తున్న ఎక్సైజ్ అధికారులు

**వెల్దుర్తి, అక్టోబర్12 ప్రభాతవార్త:** ఎన్నికల నియమావళిలో భాగంగా గ్రామాల్లో సారా బట్టీలు, బెల్టు షాపులపై ముమ్మరంగా ఎక్సైజ్ శాఖ అధికారులు తనిఖీలు నిర్వహిస్తున్నారు. గురువారం మండల పరిధిలోని శంశరెడ్డిపల్లి తండా, చర్లపల్లి తండా, మహమ్మద్‌నగర్ తండాలతో పాటు పలు కోళ్ల ఫారాలు, ఫామ్‌హౌస్‌లు, బెల్టు దుకాణాల్లో ఎక్సైజ్ అధికారులు ముమ్మరంగా తనిఖీలు నిర్వహించారు. ఎక్కడైనా సారా బట్టీలు, బెల్టు షాపులు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రామాయంపేట ఎక్సైజ్ సీఐ జయసుధ, నరేందర్, ఎస్ఐ విజయ్ సిద్ధార్థ, హెచ్‌సీ దుర్గయ్య, ఎల్లయ్య, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వెల్దుర్తి ఉన్నత పాఠశాలలో ఘనంగా బతుకమ్మ సంబరాలు

**వెల్దుర్తి, అక్టోబర్12 ప్రభాతవార్త:** తెలంగాణ సంస్కృతి సంప్రదాయలకు ప్రతీకైన బతుకమ్మ పండుగను గురువారం మండల కేంద్రమైన వెల్దుర్తిలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. అలాగే శేరిలా పాఠశాల, వెల్దుర్తిలో భాష్యం పాఠశాలల్లో సైతం బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినిలు బతుకమ్మలను పేర్చి ఆడిపాడారు. శుక్రవారం నుండి ప్రభుత్వం సెలవులు ప్రకటించడంతో విద్యార్థినిలు ఉపాధ్యాయులతో కలిసి బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు.

## పాముకాటుతో మహిళ మృతి

**కొల్చారం, అక్టోబర్12 ప్రభాతవార్త:** పాముకాటుతో మహిళ మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని కిష్టాపూర్ గ్రామంలో గురువారం చోటుచేసుకుంది. ఎస్ఐ మహమ్మద్ గౌస్ తెలిపిన వివరాల ప్రకారం కిష్టాపూర్ గ్రామానికి చెందిన నెల్లి జయమ్మ (42) కాలకృత్యాల కోసం ఇంటి నుండి బయటకు వచ్చి ముగించుకొని ఇంట్లోకి వెళ్లి తన భర్తతో నాకు మత్తుగా ఉందని, కళ్లు మూసుకుపోతున్నాయని తెలపడంతో ఏదో విషపురుగు కరించిందని అనుమానించి మెదక్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స అనంతరం మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్‌కు తరలిస్తుండగా జయమ్మ మార్గమధ్యంలో మృతి చెందింది. మృతురాలి భర్త శేఖులు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు కొల్చారం ఎస్ఐ మహమ్మద్ గౌస్ తెలిపారు.

## కాళేశ్వరం కాలువలో పడి ఒక వ్యక్తి మృతి

**నర్సాపూర్, నర్సాపూర్ రూరల్, అక్టోబర్ 12, ప్రభాతవార్త:**

ప్రమాదవశాత్తున కాళేశ్వరం కాలువలో పడి ఒక వ్యక్తి మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని ఖాజీపేట గ్రామ పంచాయతీ పరిధిలోని రాంసింగ్ తండాల్లో గురువారం చోటు చేసుకుంది. ఈసంఘటన వివరాలు ఎస్ఐ శివకుమార్ కథనం ప్రకారం ఇలా వున్నాయి..ఖాజీపేట గ్రామ పంచాయతీ పరిధిలోని రాంసింగ్‌తం డాకు చెందిన కాట్రోత్ రవి(38) తనకున్న పోలంలో వ్యవసాయం చేసుకుంటు జీవనం కొనసాగిస్తున్నాడు. బుదవారం రాత్రి కుటుంభ సభ్యులందరు బోజనం చేసిన అనంతరం కాళేశ్వరం కాలువ పక్కనే ఉన్న పొలం వద్దకు వెళ్ళివస్తానని చెప్పి వెళ్ళాడని తెలిపారు. పొలాన్ని చూసి వస్తానని చెప్పి వెళ్ళి తిరిగి రాలేదని తెలిపారు. దీంతో అదే రాత్రి కుటుంభ సభ్యులు అతని ఆచూకి కోసం ఎంత వెదికినా కనబడలేదు. కాగా గురువారం ఉదయం మృతుడి బార్య లక్ష్మి, కొడుకు గోపాల్ లు వెతుకుతుండగా వారి ఇంటికి కొద్ది దూరంలో ఉన్న కాళేశ్వరం ప్రాజెక్ట్‌లో బాగంగా తవ్విన కాలువలో ప్రమాద వశాత్తున కాలు జారి పడి నీటిలో తేలుతూ ఉండగా బయటకు తీశారు. కాగా అప్పటికే కాట్రోత్ రవి మృతి చెందాడని తెలిపారు. మృతుడికి బార్య లక్ష్మి, ముగ్గురు కొడుకులు గోపాల్, భాస్కర్, సుమన్ లు ఉన్నారు, మృతుడు కాట్రోత్ రవి అతి పేద వాడైనందున అతని కుటంబాన్ని ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలని ఖాజీపేట సర్పంచ్ హేమలత మదన్‌మోహన్ కోరారు. కాట్రోత్ రవి మృతి చెందడంతో గ్రామంలో విషాద చాయలు అలుముకున్నాయి. మృతుడి బార్య లక్ష్మి పిర్యాధు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ శివకుమార్ తెలిపారు.



ఎన్‌సిసి కేడెట్ల వివరాలను నమోదు చేసుకుంటున్న అధికారులు

## స్పెషల్ నేషనల్ ఇంటిగ్రేషన్ క్యాంపుకు కేడెట్లు

**గజ్వేల్, అక్టోబర్ 12 (ప్రభాతవార్త):** గజ్వేల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల బాలుర సముదాయంలో గురువారం ప్రారంభమైన స్పెషల్ నేషనల్ ఇంటిగ్రేషన్ ఎన్‌సిసి క్యాంపుకు దేశంలోని వివిధ రాష్ట్రాల నుండి ఎన్‌సిసి కేడెట్లు హాజరైనట్లు క్యాంపు కమాండెంట్ కల్నల్ సునీల్ అబ్రహం తెలిపారు. దేశ నలుమూలల నుండి జమ్మూ మరియు కాశ్మీర్, లడక్, బీహార్, జార్ఖండ్, రాజస్థాన్, పశ్చిమ బెంగాల్, తమిళనాడు, అండమాన్ నికోబార్, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, గోవా, తెలంగాణ, ఢిల్లీ, గుజరాత్, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌ఘడ్, ఒరిస్సా, ఉత్తరప్రదేశ్, సిక్కిం, కేరళ, లక్షద్వీప్‌ల నుండి సీనియర్ డివిజన్, సీనియర్ వింగ్ కేడెట్లు, ఎన్‌సిసి అధికారులు క్యాంపుకు వచ్చినట్లు డిప్యూటీ కమాండెంట్ కల్నల్ పీఎస్ నందా తెలిపారు. క్యాంపు శిక్షణ నిర్వహణకు సంగారెడ్డి బెటాలియన్ నుండి సుబేదార్ మేజర్ సురేందర్ గరుంగ్, సుబేదార్ శివశంకర్, లెఫ్టినెంట్ ఆఫీసర్ భవాని, లెఫ్టినెంట్ మనోజ్‌లు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలను తీర్చడంలో దుర్గాప్రసాద్‌కు సాటిలేరు

**గజ్వేల్, అక్టోబర్ 12 (ప్రభాతవార్త):**

గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని 16వ వార్డు కౌన్సిలర్ తలకొక్కుల భాగ్యలక్ష్మి దుర్గాప్రసాద్ నిత్యం ప్రజల వెంటే ఉంటూ ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు తీరుస్తూ ప్రజా సంక్షేమానికి పాటుపడుతున్నారని పద్మశాలి సంఘం నాయకులు పేర్కొన్నారు. గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని ఆశాజ్యోతి కేంద్రంలో హెచ్ఐవి బాధిత చిన్నారులకు బ్రెడ్, పండ్లు అందజేశారు. ఈ సందర్భంగా తలకొక్కుల దుర్గాప్రసాద్ మాట్లాడుతూ పద్మశాలి సంఘం బలోపేతం కోసం తనవంతు కృషి చేస్తానని, ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావు పద్మశాలి సంఘం నూతన కమ్యూనిటీ హాల్‌కు నిధులు మంజూరు చేసి మంత్రి హరీష్‌రావు చేతులమీదుగా ప్రారంభించుకోవడం అభినందనీయమన్నారు. అనంతరం చిన్నారులకు అన్నదానం నిర్వహించారు. తలకొక్కుల లక్ష్మణ్, తుమ్మ శ్రీనివాస్, పద్మశాలి సంఘం యువజన అధ్యక్షుడు ప్రేమ్‌కుమార్, శ్రీనివాస్, గుండు చంద్రశేఖర్, గుండు మల్లేశం, రాచకొండ రమేష్ పాల్గొన్నారు.

## బిఆర్ఎస్‌లో మొదలైన గృహలక్ష్మీ లొల్లి

### -అర్హులకు మంజూరు చేయకంటే ప్రచారాన్ని అడ్డుకుంటాం



విలేఖరులతో మాట్లాడుతున్న బిఆర్ఎస్ నేతలు

**అల్లాదుర్గం, అక్టోబరు 12, ప్రభాతవార్త:** అందోల్ నియోజకవర్గ ఎమ్మెల్య చంటి క్రాంతి కిరణ్ ఇలాకాలో గృహలక్ష్మి లొల్లి షురూ అయింది. మండలంలోని గొల్లకుంట తండాలో ప్రభుత్వం ప్రవేశ పెట్టిన గృహలక్ష్మి పథకంలో ఎంపికైన లబ్దిదారుల జాబితాలో ఒకే వర్గానికి చోటిచ్చారని బిఆర్ఎస్ నాయకులు ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పలు సంవత్సరాలుగా పార్టీ కోసం కష్టపడుతూ రాజకీయంగా ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొన్నా తమకు ఇల్లు మజూరు చేయలేదని బిఆర్ఎస్ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ గెలుపు కోసం తామెంతో కృషి సల్పామని బిఆర్ఎస్ నాయకులు గోపాల్ నాయక్ గుర్తు చేస్తున్నారు. పార్టీ అభ్యున్నతి కోసం కష్టపడుతున్నా తాండాలో సర్పంచ్ వర్గానికి చెందిన 12 మందికి మాత్రమే గృహలక్ష్మి పథకం కింద ఇండ్లు కేటాయించారని ఆవేదన వ్యక్తం చేశారు. తండాలో అర్హులందరికి గృహలక్ష్మి మంజూరు చేయకపోవడంతో తండాల్లో కొట్లాటలు ఆరంభం అయ్యే అవకాశాలు ఉన్నాయని విచారం వ్యక్తం చేస్తున్నారు. తండాలో అర్హులైన ప్రతి కుటుంబానికి గృహలక్ష్మి పథకం కింద ఇండ్లు మంజూరు చేయాలని లేకుంటే తమ తండాకు గృహలక్ష్మి పథకం వద్దన్నారు. ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్‌కు తండాలో కేవలం 12 కుటుంబాల మద్దతే కావాలో, అర్హులందరికి పథకంలో ఇండ్లు మంజూరు చేసి అందరి సహకారం కావాలో తేల్చుకోవాలని గోపాల్ హితవు పలికారు. వర్గాలను ప్రోత్సాహిస్తూ ఒంటెద్దు పోకడలకు పోకుండా ఉండాలని, ఎమ్మెల్యే తన తీరును మార్చుకోకుంటే తండాతో పాటు మండలంలో ఎమ్మెల్యే ప్రచారాన్ని సైతం అడ్డుకుంటామని నాయకులు గోపాల్ నాయక్, గోమ్య నాయక్, విజయ్‌లు హెచ్చరించారు.

## రాజేశ్వర్‌రెడ్డి కార్యకర్తల మీటింగ్

### కొమురవెల్లి బిఆర్ఎస్‌లో వర్గ పోరు

### కీలక నేతలు 300 మంది వేరుగా సమావేశం

### గీస బిక్షపతికి వ్యతిరేకంగా సమావేశం



బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు బిక్షపతికి వ్యతిరేకంగా నిర్వహించిన సమావేశ దృశ్యం

**కొమురవెల్లి, అక్టోబర్ 12, ప్రభాతవార్త :** కొమురవెల్లి మండల బిఆర్ఎస్ అధ్యక్షులు గీస బిక్షపతి పార్టీలో ఉంటే మేము పని చేయమని 300 మంది పార్టీ కార్యకర్తలు, సర్పంచ్‌లు అతని వ్యతిరేక ంగా గురువారం వేరుగా సమావేశం నిర్వహించారు. బిక్షపతి పార్టీలో ఉంటే తాము పని చేయమని జడ్పీటిసి సభ్యులు సిద్దప్ప, ఎంపిపి కీర్తన కిషన్‌లకు ముక్తకంఠంతో తెలియజేశారు. బిక్షపతి పార్టీలో ఉంటే తాము పని చేయమని పల్లె రాజేశ్వర్‌రెడ్డికి తెలియజేయాలని విన్నవించారు. మెజార్టీ ప్రజాప్రతినిధులు, కార్యకర్తలతో తాము ఉంటామని జడ్పీటిసి, ఎంపిపి కార్యకర్తలకు తెలియజేశారు. గతంలో బిక్షపతి ఎవరికి పట్టించుకోకుండా చాలా మందిపై కేసులు పెట్టి భయభ్రాంతులకు గురి చేశారని అలాంటి నాయకుడు ఉంటే పార్టీ నాశనం అయిపోతుందని పేర్కొన్నారు. బిక్షపతి మండల పార్టీ అధ్యక్షునిగా ఉన్నంత కాలం తాము అయనతో కలిసి పని చేయలేమన్నారు.

## విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలి

**చిన్నకోడూరు, అక్టోబర్ 12, ప్రభాతవార్త :** మండల పరిధిలోని చౌడారం గ్రామ హైస్కూల్ విద్యార్థులు మండల స్థాయిలో కబడ్డీ పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచినందుకు విద్యార్థులను గురువారం శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా సర్పంచ్ పెండ్యాల అనిత బాలయ్య మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థానాలకు చేరుకోవాలన్నారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో సైతం రాణించాలన్నారు. పాఠశాలకు బీరువా అవసరం ఉండడంతో తన స్వంత ఖర్చులతో కొనుగోలు చేసి ఇచ్చారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామస్తులు పాల్గొన్నారు.